


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 30-11-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 69 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## హైదరాబాద్ అభివృద్ధి

# టీడీపీ కష్టార్జితం

- ఐటీ అభివృద్ధితో లక్షల మందికి ఉద్యోగాలొచ్చాయి
- బీజేపీ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి
- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే మహాకూటమి
- కేసీఆర్ ఏ ఫ్రంట్‌లో ఉంటారో?
- టీఆర్ఎస్-బీజేపీలది మ్యాచ్ ఫిక్సింగ్
- ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు



హైదరాబాద్: బీజేపీ, టీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయని ఆరోపించారు టీడీపీ అధినేత చంద్రబాబు. కేసీఆర్ అసెంబ్లీని రద్దు చేయగానే గవర్నర్ ఆమోదించారని... అసలు అసెంబ్లీని ఎందుకు రద్దు చేశారో కేసీఆర్ చెప్పాలన్నారు. హైదరాబాద్, చార్మినార్ కట్టానని తాను ఎప్పుడూ చెప్పలేదని.. సైబరాబాద్ నిర్మించి, హైదరాబాద్‌కు మంచి పేరు తీసుకువచ్చానన్నారు. గురువారం హైదరాబాద్ శేరిలింగంపల్లిలో టీడీపీ అభ్యర్థి వెనిగళ్ల ఆనంద ప్రసాద్ తరపున ప్రచారం చేసిన చంద్రబాబు.. టీఆర్ఎస్, బీజేపీలపై నిప్పులు చెరిగారు.

హైదరాబాద్ అభివృద్ధి టీడీపీ కష్టార్జితమన్నారు చంద్రబాబు. ఐటీ అభివృద్ధితో లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయంటే.. అది తాను చూపించిన చొరవన్నారు. హైదరాబాద్‌లో ఉన్న స్టేడియాలు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టు టీడీపీ హయాంలో వచ్చినవేనని గుర్తు చేశారు. హైదరాబాద్‌కు కృష్ణా నీళు తీసుకొచ్చిన ఘతన తమకే దక్కుతుందన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని కేసీఆర్, కేటీఆర్ పొగిడారని.. ఇప్పుడు మాత్రం తనపై విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలో ఇప్పుడున్న ప్రాజెక్టులన్నింటినీ టీడీపీ హయాంలోనే మంజూరయ్యాయన్నారు టీడీపీ అధినేత. తాను ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నానని టీఆర్ఎస్ ఆరోపణలు చేయడం దారుణమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో రోడ్లు వేశారా?, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టారా?.. దళితులకు భూమి ఇచ్చారా?, ఇంటింటికి నీళ్లు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. లోటు బడ్జెట్ ఉన్న ఏపీలో రైతులకు లక్షన్నర రుణమాఫీ చేస్తే.. ధనిక రాష్ట్రంలో రూ.లక్ష మాత్రమే మాఫీ చేశారన్నారు. అక్కడ డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేశారని

తరువాయి 2లో..

## 'మహా' పండుగగా

# విశాఖ ఉత్సవ్

- డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వేడుకలు
- అన్ని వర్గాల ప్రజలూ భాగస్వామ్యం కావాలి
- ముఖ్య అతిథిగా హాజరవుతున్న సీఎం చంద్రబాబు
- బ్రెజిల్ కార్నివాల్ తరహాలో భారీ కార్నివాల్‌కు ఏర్పాట్లు
- విశాఖ సెంట్రల్ పార్క్‌లో ఫ్లవర్ షో
- రాఫెల్ డ్రా ద్వారా విజేతలకు బహుమతులుగా కారు, బైక్
- పలురంగాలకు చెందిన ప్రముఖులకు విశాఖ పురస్కారాలు
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖ సిటీః వచ్చే నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు విశాఖ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక గవర్నర్ బంగ్లాలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ గతంలోకంటే ఈ ఏడాది మరింత ఘనంగా ఈ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహించే ఈ ఉత్సవాల ప్రారంభానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నట్లు మంత్రి గంటా తెలిపారు. పర్యాటక శాఖ మంత్రితో పాటు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఉత్సవ ప్రారంభోత్సవానికి బ్రెజిల్ తరహాలో పెద్ద కార్నివాల్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఆర్‌కె బీచ్‌లో పలు సాంస్కృతిక

తరువాయి 2లో..

## ఏయూ ఉద్యోగుల సమ్మెకు సహకరిస్తాం



వార్త 8వ పేజీలో..

## 2.ఓ రివ్యూ





వార్త 7వ పేజీలో..

## 5 రూపాయలకే మోదీని కలిసే అవకాశం!

న్యూఢిల్లీ: ఈ కామర్స్, ట్రావెల్ సంస్థలు రిఫరల్ కోడ్స్‌తో భారీ డిస్కౌంట్లు ఇస్తుంటాయి. అయితే ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిగత మొబైల్ యాప్‌లో జనరేట్ అయ్యే రిఫరల్ కోడ్... ఏకంగా ప్రధానితో ముఖాముఖీ కలిసే అవకాశం కల్పించనుంది. నమో యాప్‌లో ఈ మేరకు కొత్త ఫీచర్ జోడించారు. ఈ ఫీచర్ కింద రూ.5 నుంచి రూ.1000 వరకు చిన్న మొత్తాల్లో విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఓ రిఫరల్ కోడ్ వస్తుంది. దాతలు ఈ కోడ్‌ను ఈమెయిల్, ఎస్ఎస్ఎమ్ లేదా వాట్సాప్‌ల ద్వారా తమ మిత్రులకు దీన్ని పంపిచాల్సి ఉంటుంది. వందమంది ఈ రిఫరల్ కోడ్ ఉపయోగించడంగానీ, లేదా యాప్ ద్వారా విరాళం ఇచ్చేందుకు ఈ లింక్‌ను

తరువాయి 2లో..

## పీఎస్ఎల్వీ సీ-43 ప్రయోగం

# విజయవంతం

### సిబ్బంది సమిష్టి కృషి కారణం .. ఇస్రో ఛైర్మన్ డా. కె శివన్



శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్‌వీ సీ-43 రాకెట్ ప్రయోగం విజయవంతమయింది. భారత్‌కు చెందిన హైసిస్ ఉపగ్రహంతో పాటు 8 దేశాలకు చెందిన 30 ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సీ-43 రాకెట్ నిర్దిష్ట కక్ష్యలోకి చేర్చినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో సిబ్బంది సమిష్టి కృషి వల్లే ప్రయోగం విజయవంతం అయిందని ఇస్రో ఛైర్మన్ డా. కె శివన్ తెలిపారు. కాగా, 28 గంటల కౌంట్ డౌన్ అనంతరం గురువారం ఉదయం 9.58 గంటలకు సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం మొదటి లాంచ్ పాడ్ నుంచి ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది.

ఈ వాహననౌక 31 ఉపగ్రహాలను నింగిలోకి

తరువాయి 2లో..

## జగన్‌పై దాడి కేసులో ఆర్కే పిటీషన్..

హైదరాబాద్: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విశాఖ ఎయిర్‌పోర్టులో కోడి కత్తితో జరిగిన దాడిపై హైకోర్టులో మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం వాదనలు జరిగాయి. జగన్‌పై దాడి కేసును జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏతో విచారణ జరిపించాలని, కేసును ఏపీ పోలీస్ పరిధి నుంచి ఎన్ఐఏకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. జగన్‌పై జరిగిన దాడికి అన్‌లాఫుల్ ఎగినెస్ట్ సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ యాక్ట్ ప్రకారం సెక్షన్3(ఏ) కింద కేసు నమోదు చేయాలని,

తరువాయి 2లో..

## నేతన్నల సంక్షేమం జనసేనతోనే సాధ్యం

- తప్పుచేస్తే నా చొక్కాపట్టుకోండి
- చేనేత గొప్పతనాన్ని తెలిపేందుకే పంచె కడుతున్నా
- నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



అమలాపురం: చేనేత చాలా గొప్ప అరుదైన కళ అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం ఆయన తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలోని చేనేత కళాకారులతో

తరువాయి 2లో..



# వృద్ధిరేటు తగ్గలేదు

### గణాంకాల సవరణపై చిదంబరం మండిపాటు

దిల్లీ: కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాంలో నమోదైన వృద్ధి రేటు గణాంకాలను సవరించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఆర్థికశాఖ మాజీ మంత్రి పి. చిదంబరం మండిపడ్డారు. వృద్ధిరేటు తగ్గిందని చెప్పడం చెత్త జోక్ అని విమర్శించారు. ఈ మేరకు వరుస ట్వీట్లలో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నీతిఆయోగ్ సవరించిన జీడీపీ గణాంకాలు పెద్ద జోక్. నిజానికి ఇదో చెత్త జోక్. అంతకంటే దారుణం కూడా. మాపై దాడి ఫలితమే ఈ గణాంకాల సవరణ. నీతిఆయోగ్ ఈ దాడి చేసింది. ఈ విలువలేని సంస్థకు ఇక మూసివేసే సమయం వచ్చింది. మాజీ ముఖ్య గణన అధికారి ప్రణబ్ సేన్ ఇచ్చిన గణాంకాలు కచ్చితంగా సరైనవే అని చిదంబరం ట్వీట్ చేశారు.

అంతకుముందు కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా కూడా ఈ గణాంకాల సవరణను తీవ్రంగా ఖండించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ చేసిన దారుణాలను కప్పిపుచ్చుకోడానికే బ్యాక్ సిరీస్ పేరుతో మోసపూరితమైన స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ) లెక్కలను విడుదల చేశారని ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వం రహస్యంగా గణాంక విధానాన్నే మార్చి తప్పుడు వివరాలను వెల్లడించిందని చెప్పారు. యూపీఏ హయాంలో నమోదైన వృద్ధిరేటు అంచనాలను తగ్గిస్తూ కేంద్ర గణక కార్యాలయం (సీఎస్ఓ), నీతి ఆయోగ్ తాజాగా గణాంకాలను వెల్లడించింది. మునుపటి గణాంకాల ప్రకారం 2010-11లో వృద్ధి 10.3 శాతం కాగా.. ఇప్పుడు దానిని 8.5 శాతంగా సీఎస్ఓ అంచనా వేసింది. అలాగే 2005-06, 2006-07 వృద్ధి అంచనాలను కూడా వరుసగా 7.9%, 8.1% మేర సవరించింది. ఇంతకుముందు ఈ రెండు ఆర్థిక సంవత్సరాల్లో 9.3 శాతం వృద్ధి నమోదైనట్లు అంచనా వేశారు. 2007-08 ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాను కూడా 9.8 శాతం నుంచి 7.7 శాతానికి ప్రభుత్వం తగ్గించింది. 2011-12 ఆధార సంవత్సరాన్ని పరిగణనలోకి తీసుకొని కేంద్ర గణక కార్యాలయం ఈ అంచనాలను లెక్కగట్టింది.



# అమర్‌నాధ్ కుటుంబ నేపథ్యం గొప్పది



అనకాపల్లి : గుడివాడ అమర్‌నాధ్‌ది రాజకీయ కుటుంబ నేపథ్యం గొప్పదని ,జనసేన నాయకులు తెలుసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కొణతాల మురళీ కృష్ణ, గొర్లి సూరిబాబు, జాజుల రమేష్ ,గొల్లవిల్లి శ్రీనువాసరావు, నారపిన్ని చంద్రశేఖర్ తదితరులు అన్నారు. రింగ్ రోడ్‌లో పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత అమర్‌నాధ్‌కి లేదని జనసేన అనకాపల్లి నాయకులు కొణతాల సీతారం ఏవిదంగా ప్రశ్నించారో చెప్పాలని డిమాండ్ చేసారు. జనసేన పార్టీ నుండి అమర్‌నాధ్‌ను విమర్శించే స్థాయి సీతారంకు లేదని డిమాండ్ చేసారు. పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోటారం చేస్తున్నారని గుడివాడ అమర్‌నాధ్‌ను కొనియాడారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన అమర్‌నాధ్ సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల ప్రయోజనాల కోసం పనిచేసారని చెప్పారు. ఆయన అనుభవంతో పోలిస్తే సీతారంకు ఉన్న అనుభవం ఏమిటో చెప్పాలన్నారు. పవన్ కళ్యాణ్ చరిత్ర అందరికీ తెలిసిందేనన్నారు. . ఈ కార్యక్రమంలో గైపూరి రాజు, గణపతి, మున్నూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎస్సీ పోలీసు కానిస్టేబుళ్ల అభ్యర్థులకు ఉచిత శిక్షణ

విజయనగరం: పోలీసు కానిస్టేబుళ్లు 2018 రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకునన్న 200 మంది ఎస్సీ అభ్యర్థులకు ప్రాధిమిక వ్రాత పరీక్షకు, ఉచిత శిక్షణా సంస్థల ద్వారా శిక్షణ ఇస్తామని జిల్లా సంఘీక సంక్షేమ శాఖ అధికారి సునీల్ రాజ్‌కుమార్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సామాజిక వర్గ, నివాసధృవపత్రం, ఆదాయ ధృవపత్రం, పదవతరగతి, ఇంటరు, పోలీసు కానిస్టేబుల్స్-2018 దరఖాస్తు స్వీకరణ పత్రాల నకలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, బయోడేటా, ఆధార్‌కార్డుతో పాటు డిసెంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీలోగా ఉపసంచాలకులు సాంఘీక సంక్షేమ శాఖ విజయనగరం ,ఇరునామాకు అందజేయాలని తెలిపారు. ఇంటర్‌లో పొందిన మార్కుల ఆధారంగా శిక్షణకు ఎంపిక చేస్తారు. శిక్షణా కాలంలో 3000 రూపాయల స్టయిఫండ్ ఇస్తారు. వివరాలకు 9492591938 చరవాణికి సంప్రదిచ్చువచ్చని తెలియజేశారు.

# ఇంటర్ విద్య స్వర్ణ ఉత్సవాలు సందర్భంగా ర్యాలీ

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఇంటర్ విద్య స్వర్ణ ఉత్సవాలు సందర్భంగా ఇంటర్ విద్యార్థులు మరియు అద్యాపకులు బారీ ర్యాలీ నిర్వహించారు దీనిలో కళాశాల లో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటిలు వ్యా సరచణ పోటీలు నిర్వహించారు గెలుపొందిన వారు జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నామని కళాశాల ప్రిన్సిపల్ పి.ఉమారాణి తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## 'మహా' పండుగగా విశాఖ ఉత్సవ్

కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖ సెంట్రల్ పార్క్‌లో ఫ్లవర్ షో, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ ఆలయాల నమూనాలు, నేవీ సహకారంతో ఎయిర్‌షో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలో ప్రముఖ కూడళ్ల వద్ద భవనాలను రంగురంగుల దీపాలతో అలంకరించి పండగ వాతావరణాన్ని తీసుకువస్తామన్నారు. అనేక పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను నిర్ణయించి కారు, బైక్‌లను ఇవ్వడం జరుగుతుందన్నారు. జివిఎంసి, డిఎంఆర్‌డిఏ చెరొక రూ. 50 లక్షలు ఉత్సవాల నిర్వహణకు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ఉత్సవాలలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, విఎంఆర్‌డిఏ కమిషనర్ పి. బసంత్ కుమార్, జివిఎంసి కమిషనర్ ఎం. హరినారాయణన్, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు రాధాకృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి పూర్ణిమాదేవి తదితరులతో మంత్రి సమావేశమై ఉత్సవ నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు పలు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, వారం రోజుల్లో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించనున్నామని మంత్రికి వివరించారు. విఎంఆర్‌డిఏ సెక్రటరీ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఇంజనీర్ రవి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధి టీడీపీ కష్టార్జితం

విమర్శించారు. మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతమని.. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులుపాలు చేశారని చంద్రబాబు విమర్శించారు. మోదీ వస్తే దేశం బాగుపడుతుందని భావిస్తే.. బీజేపీ ప్రభుత్వంతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు బాబు. దేశంలో ధరలు పెరిగాయని .. అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని ఆరోపించారు. ప్రశ్నించినవారిపై ఐటీ పేరుతో దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడానికి పార్టీలను ఏకం చేస్తున్నామన్నారు. కేసీఆర్ ఏ ఫ్రంట్‌లో ఉంటారో తేల్చుకోవాలన్నారు చంద్రబాబు.

## జగన్‌పై దాడి కేసులో ఆర్కే పిటీషన్..

కానీ పోలీసులు కావాలనే కేసును తప్పుదోవ పట్టించేందుకు సెక్షన్ 307 కింద నమోదు చేశారని పిటిషనర్ ఆరోపించారు. జగన్‌పై జరిగిన దాడి వెనుక కుట్ర కోణం దాగి ఉందని, ఎన్ఐఏ యాక్ట్‌లోని సెక్షన్ 6 ప్రకారం ఎయిర్‌పోర్ట్ లేదా ఎయిర్‌క్రాఫ్ట్‌లో ఏదైనా ఘటన జరిగితే విచారణ ఎన్ఐఏ పరిధిలోకి వస్తుందనే విషయం పోలీసులకు తెలిసి కూడా తెలియనట్టు వ్యవహరించారని, 166 ప్రకారం వాళ్లు కూడా శిక్షార్హులేనని ఎమ్మెల్యే ఆర్కే పిటిషన్‌లో పేర్కొన్నారు.

## పీఎస్ఎల్వీ సీ-43 ప్రయోగం విజయవంతం

మోసుకెళ్లింది. ఈ ప్రయోగంలో 380 కిలోల హైసిస్ స్వదేశీ ఉపగ్రహంతో పాటు 261.5 కిలోల బరువు కలిగిన 8 దేశాలకు చెందిన చిన్న తరహా ఉపగ్రహాలను సన్ సింక్రోనస్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టారు.

**డీడీ రిపోర్టర్ కన్నుమూత**

పీఎస్ఎల్వీ సీ-43 రాకెట్ ప్రయోగం కవరేజ్ కోసం వచ్చిన చెన్నై దూరదర్శన్ రిపోర్టర్ రవీంద్రన్ గుండెపోటుతో మృతిచెందారు. ఆయన విధుల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీహరికోటకు వచ్చారు. మీడియా సెంటర్‌లో గుండెపోటుతో మరణించారు. ఆయన మ ృతిపట్ల ఇస్రో శాస్త్రవేత్తలు సంతాపం తెలిపారు.

## నేతన్నల సంక్షేమం జనసేనతోనే సాధ్యం

సమావేశమయ్యారు. చేనేత గొప్పతనాన్ని తెలపడానికే తాను పంచె కడుతున్నట్టు చెప్పారు. కులం పేరుతో గెలిచిన నాయకులు న్యాయం చేసిన పరిస్థితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లేవన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు.

## 5 రూపాయలకే మోదీని కలిసే అవకాశం!

పంపడంగానీ జరిగితే... ఇలా ప్రోత్సహించిన వ్యక్తి ప్రధాని మోదీని కలుసుకునేందుకు అవకాశం పొందుతాడు... అని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. తాజా ఫీచర్‌తో ప్రధాని మోదీకి, సామాన్య ప్రజలకు మధ్య మరింత అనుబంధం పెరుగుతుందని ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు పేర్కొన్నారు. నమో యాప్‌లో బీజేపీ ఇటీవలే నమో యాప్‌లో మైక్రో డొనేషన్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది.

# యలమంచిలిలో ఘనంగా ఇంటర్మీడియట్ స్వర్ణోత్సవ వేడుకలు



యలమంచిలి, ఇంటర్మిడియట్ విద్యా స్థాపించబడి 50 సం॥లు పూర్తి కావస్తున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మిడియట్ విధ్యాశాఖ కమిషనర్ ఉదయలక్ష్మి ఆదేశాలు మేరకు యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వర్ణోత్సవాలు వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆటల పోటీలు, క్విజ్ కాఫిటీషన్స్, డిబెట్ కాంఫిటీషన్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ మద్దిలి వినోద్‌బాబు అధ్వర్యంలో విధ్యార్థిని, విధ్యార్థులతో విద్యపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిధ్యార్థులు, విధ్యార్థిని, విధ్యార్థులు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల అద్యాపకులు ఆడారి పూరిజగన్నాదం మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖలీలుల్లా షరీఫ్‌కు భారత శౌర్యశ్రీ అవార్డు ప్రధానం

విజయనగరం: స్థానిక ఏ.టి.కె. అధ్యక్షులు ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్‌కు గురువారం సాయంత్రం ఢిల్లీలో భారత్ శౌర్య శ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఏ.టి.కె. సంస్థ ద్వారా వృద్ధాశ్రమం, అనాదబాలల ఆశ్రయం కల్పిస్తూ గత 15 సంవత్సరాలుగా అనేక సేవాకార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రంలో...కేంద్రంలో అనేకమంది ప్రశంసలు అందుకున్న ఖలీలుల్లా షరీఫ్‌కు నేడు నేపాల్ ప్రత్యేక ప్రతినిధులు ఆచార్య తనుశ్రీ, గురూజీ శైలేష్ తివారి, పార్లమెంటు సభ్యులు విజయసింగ్ యాదవ్, పార్లమెంటు సభ్యులు రాజేష్ దివాకర్ సమక్షంలో భారత్ గౌరవశ్రీ సందేశ్ యాదవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇప్పటికే మధర్ థెరిసా, అబ్దుల్ కలాం, ఇందిరాగాంధీ, రెడ్ క్రాస్, ఇలా చాలా అవార్డులను అందుకున్న ఖలీలుల్లా షరీఫ్‌కు అరుదైన ఈ గౌరవం దక్కింది. దేశంలో అనేక స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను నిశితంగా పరిశీలించి ఆ గౌరవానికి ఏ.టి.కె సంస్థను ఎంపిక చేయడం తనకు ఈ గౌరవ పురస్కారాన్ని అందిచినందుకు ఆయన కృతజ్ఞతలు ప్రకటించారు. ఈమేరకు జిల్లాలో పలు స్వచ్ఛంద సంస్థలు అభినందనలు



అందజేయగా ఏ.టి.కె సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.విజయ భాస్కర్, డాక్టర్ శ్రీధర్, ఎల్.రవీంద్రబాబు, ఏ.సంతోష్, నాగూర్ మీరా, ఖాదర్ , విజయవాడ నుంచి ప్రసిద్ధ చలన చిత్ర రచయిత శాతవాహన,చావా రవి, ప్రసిద్ధ కవి ఖాదర్‌మొయిద్దీన్ తదితరులు అభినందనలు తెలిపారు.

# అనాధ గిరిజన బాల, బాలికలకు పోలీసుల వితరణ




విజయనగరం : జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో పనిచేసేందుకు 1990లో ఎంపికైన కానిస్టేబుళ్ళు, తాము ఉద్యోగాలకు ఎంపికై 28 సం॥లు పూర్తయిన సందర్భంగా విజయనగరం జిల్లా ఎస్పీ జి. పాలరాజు గారిని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నాడు కలిసి, తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. పాలరాజు గారి చేతుల మీదుగా గంట్యాడ మండలం రామవరంలోని లవ్ అండ్ లైట్ అర్ఫాన్ హెూంకు చెందిన 53మంది అనాధ గిరిజన బాల, బాలికలకు బట్టలును, అనాధశ్రమానికి మినరల్ వాటర్ యూనిట్‌ను అందించితమ ఉదారతను చాటుకున్నారు. 990లో పోలీసుశాఖలో కానిస్టేబుళ్ళుగా ఎంపికై, హెడ్ కానిస్టేబుళ్ళుగా ఉద్యోగోన్నతులు పొందిన పోలీసులు తాము ఉద్యోగాలు సాధించి 28 సం॥లు పూర్తయిన సందర్భంగా 53మంది అనాధ బాల, బాలికలకు 20 వేల రూపాయల విలువైన బట్టలను, రూ॥ 30 వేలు విలువైన మినరల్ వాటర్ యూనిట్‌ను జిల్లా ఎస్పీ జి. పాలరాజు చేతుల సంస్థ ప్రతినిధి భవిరిశెట్టి వెలుగుమణి ప్రేమ్‌కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీజి. పాలరాజు మాట్లాడుతూ 1990లో పోలీసుశాఖలో ప్రవేసించిన ఉద్యోగులు తమ వంతు సహాయంగా రూ॥ 50 వేలు ఖర్చు చేసి, అనాధలకు చేయూతను అందించడం ఒక శుభపరిణామమని, 1990 బ్యాచ్ పోలీసులను అభినందించారు.

జీవితంలో ఏ ముఖ్యమైన రోజైనప్పటికీ అనవసరంగా డబ్బును వృధా చేయకుండా, ఆ వృధా ఖర్చును సేవా కార్యక్రమాలకు వినియోగించాలని జిల్లా ఎస్పీ జి. పాలరాజు ప్రజలకు, పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, స్పెషల్‌బ్రాంచ్ సిఐలు జి. రామకృష్ణ, వైవి శేషు, ఆర్ఐలు శ్రీహరిరావు, శంకరరావు, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.వి.ఆర్. సింహాచలం (రామా), 1990 బ్యాచ్ హెచ్‌సిలు జి.ఎ. బాబు, ఈశ్వరరావు, బి. శ్రీను, చిన్నయ్య, ఎన్. శ్రీనివాసరావు, ఏ. రమణ మరియు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనరు బాలికపై రేప్ : నిందితుడి అరెస్టు

**జిల్లా ఎస్పీ జి.పాలరాజు**

**నిందితుడు పాత నేరస్థుడే**
**ఇప్పటికే నిందితుడిపై గంట్యాడ పోలీసు స్టేషనులో రౌడీషీటు**
**నిందితుడిపై పి.డి. యాక్ట్ ప్రయోగిస్తాం**



విజయనగరం: జిల్లాలో శృంగవరపుకోట పోలీసు స్టేషను పరిదిలో బొడ్డవర పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థిని, ఇతర విద్యార్థినులతో కలసి ఇంటికి వెళ్ళేందుకుగాను రోడ్డుపై నడుస్తుండగా మైనరు బాలికను ఒక గుర్తు తెలియన వ్యక్తి మోటారు సైకిలుపై వచ్చి, ఆమెను బండి మీద ఇంటికి తీసుకొని వెళ్ళతానని నమ్మబలికి, బల వంతంగా మోటారు సైకిలు మీద ఎక్కించుకొని అత్యాచారానికి ప్రయత్నించిన నిందితుడ్ని పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ఆరోజు సాయత్రం నిందితుడు నవోదయ పాఠశాల సమీపంలో గల మామిడి తోటలోకి తీసుకొని వెళ్ళి, మానభంగం చేసేందుకు ప్రయత్నించినట్లు, మైనరు బాలిక అరవడంతో, నిందితుడు బాలికను విడిచిపెట్టి మోటారు సైకిలు ఎక్కేందుకు ప్రయత్నించగా, బాలికను త్రోసివేసి, అక్కడి నుండి పారిపోయి నటుమైనరు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ మేరకు నిందితుడ్ని అరెస్టు చేసి కేసు వివరాలను జిల్లా ఎస్పీపజి.పాలరాజు గురువారం సాయత్రం తన చాంబర్‌లో విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఎస్. కోట పోలీసులు క్రైం నం. 251/2018 సెక్షన్లు 363, 376, 354బి, 323 ఐ.పి.సి. మరియు సెక్షను 5(ఎం) ఆర్/డబ్ల్యు 6 పోక్సో చట్టం 2012 గా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసుత్తన్నారని ఆయన తెలిపారు. .ఈ కేసు నమోదు అయిన వెంటనే అప్రమత్తం అయిన జిల్లా ఎస్పీ జి. పాలరాజు నిందితుడి గురించి వెంటనే గాలించాలని, ప్రత్యేక బృందాలను నియమించాలని, సిసి ఫుటేజులను పరిశీలించాలని విజయనగరం డిఎస్పీ డి.సూర్య శ్రావణ్ కుమార్‌ను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు గాలింపులు చేపట్టాయి. విచారణలోభాగంగా బాధిత బాలిక స్నేహితుల సహాయంతో బొడ్డవర జంక్షన్,ఇతర ప్రాంతాల్లోని సిసి కెమెరా ఫుటేజులను పోలీసులు పరిశీలించగా, అందులో మోటారు సైకిలు మీద వెళ్తున్న ఒక వ్యక్తిని బాలికలు గుర్తించారు. సిసి ఫుటేజులో మోటారు సైకిలు మీద వెళ్ళుచున్న వ్యక్తి వాహనం గురించి ఇమేజ్ ఎన్‌హేన్సర్ సహాయంతో నంబరును గుర్తించగా, సదరు వాహనం రెండు రోజుల క్రితం జామి పోలీసు స్టేషను పరిధిలో దొంగతనానికి గురైనట్లుగా పోలీసులకు తెలిసింది.ఫొటో ఆధారంగా నిందితుడు స్థానికుడే అయిఉంటా డని భావించిన పోలీసులు, ఎస్. కోట పోలీసు స్టేషనుకు అనుసంధానంగా ఉన్న పోలీసులకు సమాచారం చేరవేయడం జరిగింది. నిందితుడి ఫోటోను గంట్యాడ పోలీసులు గుర్తించి, సదరు వ్యక్తిపై గంట్యాడ పోలీసు స్టేషనులో రౌడీ షీటు ఉందని తెలిపారు. సదరు వ్యక్తి గంట్యాడ మండలం పెంట శ్రీరాంపురంకు చెందినవారని దర్యాప్తు అధికారులకు తెలిపారు. వెంటనే, ప్రత్యేక బృందాలు నిందితుడి గురించి గాలింపులు నిర్వహించగా, ఎస్. కోట మండలం కొత్యాం జంక్షన్‌లో అరెస్టు చేశారు.

# క్యూ1 ఆస్పత్రి - సెంచూరియేన్ యూనివర్శిటీ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం



ఆనందపురంః వివిధ కోర్సులను అభ్యసిస్తున్న సెంచూరియన్ యూనివర్శిటీ విద్యార్థులకు వివిధ ఆరోగ్య శాఖల విభాగాలలో 20 వారాల పాటు శిక్షణనిచ్చేందుకు క్యూ1 ఆస్పత్రితో పరస్పప ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని క్యూ1 ఆస్పత్రి చైర్మన్ రమణమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ క్యూ1 ఆసుపత్రి అధునాతన రేడియాలజీ, అనస్తీషియా విభాగాలలో అత్యంత అనుభవజ్ఞులైన డాక్టర్ పర్యవేక్షణలో శిక్షణ తీసుకుని, వైద్యరంగంలో గల ఉపాధి అవకాశాలను మెండుగా వినియోగించుకోవలసిందిగా హితవు పలికారు. అనంతరం క్యూ1 ఆసుపత్రిలో గల వివిధ విభాగాలను పరిశీలించారు. యాజమాన్యాన్ని అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజకవర్గం నాయకుల సమావేశం



భీమునిపట్నం: ఎన్నికల సమీపిస్తున్న నేపద్యం లో భీమిలి నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీని బలోపెతం చేయాలని విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ద్రోణంరాజు.శ్రీనివాస్ అన్నారు. తగరపువలస జ్యూట్ మిల్ కల్యాణ మండపం లో జరిగిన భీమిలి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయుకుల సమావేశంకు ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నాయుకుడు ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజలమధ్య వుండాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇంటింటికి కాంగ్రెస్ ను ప్రజలలోకి తీసుకొని వెళ్ళాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెహెర.భాస్కర్,రవిబాబు, భీమిలి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు కోరాడ.లక్ష్మణ కుమార్, భీమిలి కాంగ్రేసే పార్టీ అధ్యక్షులు అక్రమాని వెంకటరావు,గాజువాక నియోజక వర్గ ఇన్ చార్జ్ మంత్రి రాజశేఖర్ పి.సి.సి కార్యదర్శి పోతిన వరం, పి.సి.సి. అర్గ నైజింగ్ సెక్రటరీ, కదిరి జగన్నాదం,మాజీ టౌన్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు ,ఎల్లపు సత్యారావు, నమో నారాయణమ్మ, పాసి. సౌర్ణలత, యువత అద్యక్షులు సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులను తక్షణం పరిష్కరించండి

- ఐదవ జోన్ 61, 65, 52 వార్డులలో పర్యటన
- అపార్ట్‌మెంట్స్, అయ్యప్పస్వామి టెంపుల్ ప్రక్కన నిర్మాణాల పరిశీలన
- బి.సి.రోడ్, కణితిరోడ్, ఆర్.కె.ఆసుపత్రి రోడ్లకు ప్రతిపాదనలు సమర్పించండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణం స్పందించడం ద్వారా పరిష్కరించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఐదవ జోన్‌కు చెందిన 52, 61, 65 వార్డులలో పర్యటించి పలు సూచనలు చేశారు. తొలుత 65వ వార్డు అయ్యప్ప స్వామి టెంపుల్ సమీపంలో నిర్మిస్తున్న డార్మిటరో హాలు ప్లాన్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం 52వ వార్డు లో నిర్మాణంలో ఉన్న నోవస్ అపార్ట్‌మెంట్స్ ప్లాన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిల్డింగ్ ప్లాన్లు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్స్ మంజూరు చేసేటప్పుడు నిబంధనల ప్రకారం మంజూరు చేయాలని పేర్కొన్నారు.

అన్ని మెయిన్ రోడ్లపై లారీలు పార్క్ చేయకుండా పార్కింగ్ యార్డులలో పార్క్ చేసేలా చూడాలని ఆదేశించారు. రహదారి సమస్యలు లేకుండా ప్రత్యేక శ్రద్ధవహించాలని పేర్కొన్నారు.

అదేవిధంగా జోన్‌లోని కణితిరోడ్, బి.సి.రోడ్, ఆర్.కె.ఆసుపత్రి రోడ్లను మెరుగుపరచడానికి, విస్తరించడానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఇ.ఇ వేణుగోపాల్‌ను ఆదేశించారు. 61వ వార్డులో మురుగు నిల్వ ఉండడంతో సెప్టిక్లీన్‌తో మురుగును తొలగించాలని ఏ.యం.ఓ.హెచ్ డా.ధవళభాస్కరరావును ఆదేశించారు. టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా నిర్వహించేలా చూడాలని, పెయింటింగ్ చేయించి ఆకర్షణీయంగా రూపొందించాలని పేర్కొన్నారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, డిసిపి రాంబాబు, ఏసిపి శ్రీదేవి, ఏ.యం.ఓ హెచ్ డా.ధవళ భాస్కరరావు, ఇ.ఇ వేణుగోపాల్, ఏ.ఇ భరణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటి నిపుణలకు ఐటి రంగం ప్రాధాన్యత

## గీతం టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్



సాగర్‌నగర్ : సైబర్ సెక్యూరిటి నిపుణలకు ఐటి రంగం ప్రాధాన్యతను ఇస్తోందని అలాగే కోడింగ్‌లో నైపుణ్యం ఉన్నవారికి అధిక వేతనాలతో ఉద్యోగాలు లభిస్తాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కె.లక్ష్మీప్రసాద్ తెలిపారు. గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం సైబర్ సెక్యూరిటి పై నిర్వహిస్తున్న మూడురోజల వర్క్‌షాప్‌ను గురువారం ఆయన ప్రారంభించారు.కంప్యూటర్ సైన్స్ వంటి కోర్సును చదివే వారు నిరంతరం నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. గీతంలో జరుగుతున్న పలు శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని సూచించారు.

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటి, బిగ్‌డేటా, డేటా ఎనలిటిక్స్, ఇంటర్‌నెట్ ఆఫ్ థింక్స్ లలో ఏదో ఒకదానిపై పూర్తి పట్టు సాధించగలగితే ఐటి రంగంలో సంబంధిత నిపుణులగా ఉన్నత స్థానాలకు చేరవచ్చునన్నారు.సిఎస్ఇ విభాగం ద్వారా పైథాన్ ప్రోగ్రమింగ్, ఆండ్రాయిడ్ యాప్ డవలప్ మెంట్ పై నైపుణ్యాభివృద్ధి కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు.

వర్క్‌షాప్ రిసోర్సు పర్సన్‌గా ఐటి నిపుణులు కె.ఆనంద్ వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారని వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.శంకర రావు తెలిపారు.

# అప్పన్నను దర్శించుకున్న పేపర్స్ లైడ్ కమిటీ సభ్యులు



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని పేపర్స్ లైడ్ కమిటీ చైర్మన్ వై వీ బీ రాజేంద్రప్రసాద్ మరియు పప్పల చలపతి రావు ఎం ఎల్ సీ బృందం గురువారం స్వామి వారిని దర్శించుకున్నారు ముందుగా ఆలయ అధికారులు వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం సాధార స్వాగతం పలుకగా అంతరాల యంలో అర్చకస్వాములు సభ్యుల గోత్రనామములతో ప్రత్యేకార్చనలు చేయగా అనంతరం కప్పస్థంబ ఆలింగనంచేసుకోగా అనంతరం అమ్మవారి దర్శనంచేసుకోగా బేడా మండపంలో బృంద సభ్యులకు వైదికులు వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ వారికి స్వామి చిత్రపటం ప్రసాదం వారికి అందజేశారు అనంతరం పేపర్స్ లైడ్ కమిటీ చైర్మన్ వై వీ బీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మా బృందం విశాఖపట్నం పర్యటన ముఖ్య ఉద్దేశం విశాఖ మెట్రో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వీరి ఆడిట్ రిపోర్టులు పరిశీలించడానికి మరియు గత మూడు సంవత్సరాలగా వీళ్ళు అసెంబ్లీకి గాని కౌన్సిల్ కి గాని ఆడిట్ రిపోర్ట్స్ సమర్పించలేదని ఈ విషయాలను రివ్యూ చేయటానికి వచ్చామని దీనికి బదులుగా వారు త్వరలో రిపోర్టులు సిద్ధంచేసి అందచేస్తామని తెలిపారని అన్నారు ఈ సందర్భంలో స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదం పొందాలని వచ్చామని తెలిపారు విశాఖకు ఎంతో భవిష్యత్తు ఉందని దినదిన అభివృద్ధితో దూసుకుపోతుందని ఇండియాకి రాజధాని ఢిల్లీ అయితే ఆర్థిక రాజధాని ముంబాయి అయినట్టు ఆంధ్రప్రదేశ్ కి రాజధాని అమరావతి అయితే ఆర్థిక రాజధానిగా విశాఖ రోజురోజుకు ఎదుగుతుందని ఎంతో సుందరనగరమని అయన కితాబు ఇచ్చారు ఆయనవెంట మిగతా ఎం మ్మెల్సీ బృంద సభ్యులు అధికారులు స్వామిని దర్శించుకున్నారు.

## బోగస్ ఓట్లపై ఆర్డీఓ ధర్మ సాగరంలో విచారణ

నర్సీపట్నం : బోగస్ ఓట్లపై నర్సీపట్నం ఆర్డీవో విశ్వేశ్వరరావు విచారణ చేపట్టారు. గురువారం ధర్మసాగరం గ్రామంలో రెండేసి ఓట్లున్న వారి ఇంటికి వెళ్లి దానికి సంబంధించిన కారణాలను తెలియజేసుకున్నారు. వేరే మండలంలో కూతురు ఈ మండ లంలో కోడలు గా ఉండడం వలన డబుల్ ఎంట్రీ అయినట్లుగా గుర్తించారు. బూత్ లెవెల్ అకారులు మరింత వేగంగా విచారణ చేయాలని ఆయన సూచించారు.




## ఏ.యూ. ఉద్యోగుల దీక్షకు వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ మద్దతు



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న దీక్షలకు వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ సంఘీభావం తెలియజేసింది. ముందుగా దీక్ష చేస్తున్నందరికి పూలమాలవేసి దీక్షకు మద్దతు తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంగా వై.యస్.ఆర్.యస్.యు. విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ ఏ.యూ.లో 30 సంవత్స రాలుగా పనిచేస్తున్న టైమ్ స్కేల్ ఉద్యోగు లను ఫర్మినెంట్ చేయాలనే డిమాండ్ న్యాయబద్ధమైనదని, కావున వారికి మేము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఏయూ ఉద్యోగులు తల్లిదండ్రులతో సమానమని వారు మెస్‌లలో భోజనం పెడితే మేమందరం చదువుకుంటున్నామని, వారికి అన్యాయం జరిగితే మా తల్లిదండ్రులకు అన్యాయం జరిగినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు అరకు విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు టి.సురేష్‌కుమార్,బి.మోహన్, కోటి రవికుమార్, ఎమ్.కళ్యాణ్, విద్యార్థి నాయకులు పి.సుధీర్‌పాల్, కుమారస్వామి, క్రాంతికిరణ్, సాయికృష్ణ, రాధాక్రిష్ణ, విజయక్రిష్ణ, వెంకటేష్, విజయ్, వినోద్, సంజయ్, జాన్సన్, ధనుష్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య భద్రత కోసం

# ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలను తెలుసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం : ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఇంటింటికి సందర్శించి వారి ఆరోగ్య వివరాలను తెలుసుకోవల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బంగ్లాలో వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. డిసెంబర్ 1వతేదీ నుండి 31వతేదీ వరకు నిర్వహించనున్న పలకరింపు-2 కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమ, పట్టణ పేదరిక నిర్మూలన, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి ప్రతి గృహాన్ని సందర్శించి ఆయా గృహాలలో గల గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వ్యాధుల నివారణకు సంబంధించి వైద్యసేవలను అందేవిధంగా చేయాలన్నారు.

5 సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు వేయడం, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, మలేరియా వ్యాధి లక్షణాలున్న రోగులను గుర్తించి వారికి సకాలంలో వైద్యసేవలను అందించాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు మరియు బృందం ఆయా గ్రామాలలో గ్రామదర్శినిలో పాల్గొన్నప్పుడు ప్రజలకు వ్యాధులు, నివారణలపై అవగాహన కల్పించాలన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డి.తిరుపతిరావు మాట్లాడుతూ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ పలకరింపు-2 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలరోజులు పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.

గత సంవత్సరం మొదటిసారి జరిగిన పలకరింపు కార్యక్రమంలో 15,813 మంది పిల్లలకు టీకాలు వేయడం, 2216 మందికి పుట్టుకతో వచ్చే అవయవ లోపాలను గుర్తించి వారి అనారోగ్య సమస్యలకు వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రమేష్, డిసిహెచ్ఎస్.డా.నాయక్, సునంద, వాణీ కృష్ణ, జిల్లా మలేరియా అధికారి, ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీలా వారి గైరమ్మ కళ్యాణ విందు



అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం కొణతాల సుబ్రమణ్యం వారి వీధిలో గురువారం భారీ ఎత్తున అన్నసమారాధన జరిగింది. పీలా వారి గౌరీ పరమేశ్వరుల మాసోత్సవాలలో భాగంగా సుమారు 12వేల మందికి కళ్యాణవిందు ఏర్పాటు చేసారు. ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాధ్, బొడ్డేడ భాగ్యలక్ష్మి ఈ అన్నసమారాధనను ప్రారంభించారు. అనకాపల్లి పట్టణం నలుమూలల నుండి, పెద్ద ఎత్తున విచ్చేసి, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ముందుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, కొణతాల రఘునాధ్, ఆర్ఈసిఎస్ ఎండీ దుర్గా ప్రసాద్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి, మళ్ల సురేంద్ర తదితరులు గౌరీ పరమేశ్వరులను దర్శించు కున్నారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ మర్యాదలతో వారికి నిర్వా హకులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయాన్ని పూలతో అలంకరించిన తీరు అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. 11 గంటలకు ప్రారంభమైన అన్నసమారాధన 3 గంటల వరకు సాగింది. మహిళలే ముందుండి అన్నసమారాధన చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షకార్యదర్శులు భీమరశెట్టి శ్రీనివాసరావు, బుద్ధ శ్రీనివాసరావు, భీమరశెట్టి వరహా, కొణతాల కృష్ణ, భీమరశెట్టిసత్యనారాయణ మహాలక్ష్మినాయుడు, బుద్ద బల్లమ్మ నాయుడు, దాడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర ప్రచార విభాగం, గుంటూరు, కృష్ణా యూనిట్ ఆధ్వర్యంలో

# స్వచ్ఛ భారత్ మిషన్‌పై సదస్సు నిర్వహణ



గుంటూరు : స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక జె.కె.సి కళాశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్)పై గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన క్షేత్ర ప్రచార విభాగం (ఫీల్డ్ ఔట్ రీచ్ బ్యూరో ) గుంటూరు, కృష్ణా యూనిట్ ఈ సదస్సును నిర్వహించింది. ఈ సందర్భంగా ఫీల్డ్ అవుట్ రీచ్ బ్యూరో అధికారి కె.ఎస్.ఆర్. మూర్తి మాట్లాడుతూ, గాంధీ మహాత్ముని 150 జయంతి, 2019 అక్టోబర్ 02 నాటికి భారత దేశాన్ని స్వచ్ఛభారత దేశంగా రూపుదిద్దే లక్ష్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకుకేంద్ర ప్రభుత్వం ఒక మిషన్ విధనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రోజువారీ దినచర్యలో ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు ప్రజలు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గుంటూరు మున్సిపాలిటి అడిషనల్ కమిషనర్ కె. రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా గుంటూరు నగరాన్ని పరిశుభ్రమైన, సుందరమైననగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నగరాన్ని కాలుష్య రహితంగా చేసుకోవాలని తెలిపారు. మున్సిపల్ హెల్త్ అధికారి డా. జి. శోభారాణి మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ గృహాలుగా మరుగుదొడ్లను పరిగణించాలని, ప్రజలభాగస్వామ్యంతో, పేదల్లో ఆత్మన్యూనత తొలగించే ఉద్యమంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని నగరంలో మరింత ముందుకు తీసుకు వెలు తున్నట్లు ఆమె వెల్లడించారు. జె.కె.సి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఐ. నాగేశ్వర్రావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలో స్వచ్ఛ భారత్ పథకం ఎంతో గొప్పదని ప్రసం శించారు. ఐటిసి- వావ్ సంస్థకు చెందిన స్టేట్ కోర్డినేటర్ హేమ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆరోగ్యం మహిళల చేతిలోనే ఉందని, ఇంట్లో ఉన్నపరిశుభ్రత మీదే ఆ ఇంటి సభ్యుల ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ పై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను ఆమె ప్రదర్శించారు. ఐసిడిఎస్ సీడీపీవో గౌరీ శంకరి మాట్లాడుతూ శుభ్ర మైన వాతావరణంలో పరిశుభ్రంగా వండిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గేయ, నాటక విభాగానికి చెందిన కళాబృందాలు స్వచ్ఛ భారత్ పై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఉర్రూత లూగించాయి. ఈ కార్యక్రమంలో జె.కె.సి కళాశాల వైస్ప్రిన్సిపాల్ డా. పరచూరి గోపిచంద్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలస్థాయి పౌర సరఫరాల గోదాములు ప్రారంభం



భీమునిపట్నం : పద్మనాభం మండలం, కృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మండలస్థాయి పౌర సరఫరాల గోదాములను రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ చల్లా రామకృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగా రేషన్ షాపులలో చిరు ధాన్యా లయిన రాగులు, జొన్న లను బియ్యానికి బదులుగా అందించడం జరుగుతుందన్నారు. వినియోగ దారులకు నిత్యావసర సరకులను అందించేందుకు వీలుగా మండల కేంద్రాలలో గోదా ములను నిర్మిస్తున్నట్లు తెలిపారు. బియ్యం, కంది పప్పు, పంచదార, నూనె, జొన్నలు, రాగులు, ఉప్పు తదితర 11 రకాల నిత్యావసరాలను రేషన్ కార్డుదారు లకు సరఫరా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాళ్ల పద్మ, నిర్మలాభాయి తదితరులు పాల్గొన్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఓ & ఎం/18-19/054**

1. నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం వద్ద ఒక సంవత్సరం కాలం పాటు ఎమ్‌సిడబ్ల్యూ విభాగపు 02 నెం.లు బయోగ్యాస్ ప్లాంట్ల సమగ్ర కార్యాచరణ మరియు నిర్వహణ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 9,900/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు "ఎమ్‌వైపి" అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 22 డిసెంబరు 18 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0145/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను సంపాదకీయం

## కర్తార్‌పూర్ బాట

మన దేశంలోని డేరా బాబా నానక్ నుంచి పాకిస్థాన్‌లోని గురుద్వారా దర్బార్ (కర్తార్‌పూ ర్) సాహిబ్‌కు సరిహద్దు మీదుగా రహదారి నిర్మించడానికి ఇరుదేశాలు అంగీకరించడం సిక్కుల చిరకాల కోరికను సాకారం చేయడమే కాకుండా, రెండు దేశాల మధ్య శాంతి సామరస్యాలకు బాట వేసినట్టు అవుతున్నది. భారత్ వైపు రహదారికి సోమవారం నాడు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ శంఖుస్థాపన చేశారు. పాకిస్థాన్ వైపు బుధవారం నాడు అక్కడి ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పునాదిరాయి వేశారు. పాకిస్థాన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మన దేశం తరపున కేంద్ర మంత్రులు హర్‌సిమ్రత్ కౌర్ బాదల్, హర్‌దీప్ సింగ్ పూరి హాజరయ్యారు. పంజాబ్ రాష్ట్ర మంత్రి మాజీ క్రికెటర్ నవ్‌జోత్ సింగ్ సిద్ధు మాత్రం ఇమ్రాన్‌ఖాన్‌తో స్నేహం ఆధారంగా వ్యక్తిగత హోదాలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ ఎన్నికల ప్రచారాన్ని కారణంగా చూపి ఈ కార్యక్రమానికి వెళ్ళలే దు. పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్ కూడా వెళ్ళడానికి నిరాకరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పఠాన్‌కోట్, అమృత్‌సర్‌లో జరిపిన దాడులకు నిరసనగా ఆయన వెళ్ళడానికి నిరాకరించారు. 2016లో పాకిస్థాన్‌లో జరుగవలసిన దక్షిణాసియా ప్రాంతీయ సహకా ర సంస్థ (సార్క్) శిఖరాగ్ర సమావేశానికి హాజరుకావడానికి భారత్ తిరస్కరించింది. మళ్ళా భారత్‌ను ఆహ్వానిస్తున్నట్టు పాకిస్థాన్ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో సుహృద్భావ సూచకంగా కర్తార్‌పూర్ రహదారికి ఇరువైపులా శంఖుస్థాపన జరుగడం ప్రాధాన్యం సంతరించుకున్నది. రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ, సామరస్య సం బంధాలు నెలకొల్పు కునే దిశగా అడుగులు పడ టం హర్షణీయ పరిణామం.

సిక్కుల హృదయంలో పాకిస్థాన్‌లోని కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాకు ప్రత్యేక స్థానం ఉన్నది. సిక్కుల తొలి గురువైన గురునానక్ ఇక్కడే శిష్యులను చేర్చుకొని బోధనలు సాగించారు. ఆయన అంతిమశ్వాస కూడా ఇక్కడే వదిలారు. సిక్కుల తొలి గురుద్వారా కూడా ఇదే. చరిత్రలోని అత్యంత విషాదఘట్టమైన దేశ విభజన పంజాబ్‌ను కూడా రెండుగా చీల్చింది. సరిహద్దుకు ఇవతల భారత్‌లోని గురుదాస్‌పూర్‌లో డేరా బాబా నానక్ ఉంటే, అవతలివైపు సరిహద్దు నుంచి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో-పాకిస్థాన్‌లో-రావి నదీ తీరాన కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారా ఉన్న ది. భారత్‌లోని సిక్కులు సరిహద్దు దగ్గరకు చేరుకొని ఎత్తు ప్రదేశాల నుంచి అల్లంతదూరంలోని కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాను చూస్తూ ప్రార్థనలు చేసుకుంటారు. ఈ భవన నిర్మాణానికి పాటియాల మహారాజు సర్దార్ భూపీందర్ సింగ్ (నేటి పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ తాత) విరాళమిచ్చారు. దీనికి 1995లో పాకిస్థాన్ ప్రభుత్వం మరమ్మతులు చేసింది. భారత్‌లో ఉన్న సిక్కులు చూడటానికి వీలుగా అడ్డు గా పెరిగిన చెట్లను ఎప్పటికప్పుడు తొలిగిస్తూ ఉన్నది. భారత్‌లోని సిక్కులు వీసా పొంది పాకిస్థాన్ వెళ్ళి ఈ గురుద్వారా సందర్శించుకోవడం ఎంతో ప్రయాస. సరిహద్దు మీదుగా రెండు గురుద్వారాల మధ్య రహదారి నిర్మించాలని ఇరువై ఏండ్ల కిందట భారత్ ప్రతిపాదించింది. కానీ ఉద్రిక్తతల మూలంగా రహదారి నిర్మాణం ప్రారంభానికి ఇంతకాలం పట్టింది. పంజాబ్ మంత్రి నవ్‌జోత్ సింగ్ సిద్ధు ఇటీవల పాకిస్థాన్ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ ప్రమాణస్వీకారానికి హాజరైనప్పుడు, ఆ దేశ సైన్యాధ్యక్షుడు జనరల్ బజ్వాను ఆలింగనం చేసుకోవడం వివాదాస్పదమైంది. అయితే తన పర్యటన మూలంగా కర్తార్‌పూర్ రహదారి నిర్మాణానికి పాకిస్థాన్ నుంచి అనుకూల సంకేతం వచ్చిందని సిద్ధూ చెప్పుకున్నారు. కారణాలు ఏమైనప్పటికీ, రెండుదేశాలు రహదారి నిర్మాణానికి ముందుకురావడం సంతోషకరం.

సరిహద్దుకు ఇవతలి వైపు రహదారిని భారత్, అవలివైపున పాకిస్థాన్ నిర్మిస్తాయి. పాకిస్థాన్ వైపున రావినదిపై వంతెన నిర్మించవలసి ఉంటుంది. ఆరునెలల లోపున రహదారి నిర్మాణం పూర్తవుతుందంటున్నారు. ఈ రహదారి పూర్తయితే పాస్‌పోర్టు, వీసా లేకుండానే సిక్కులు సరిహద్దు దాటి కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాను దర్శించుకోవచ్చు. రెండుదేశాల మధ్య శాంతి నెలకొనాలని కోరుకునేవారు భారత్‌లో మాదిరిగానే, పాకిస్థాన్‌లో కూడా ఉన్నారు. అయితే పాకిస్థాన్‌లో సైనిక పాలన, మతోన్మాదుల ప్రాబల్యం ఉన్నందున శాంతి ప్రతిపాదన చేయడమే దేశద్రోహమన్నంత పరిస్థితి ఉండేది. ఇప్పటికే భారత్ సినిమాలు, టీవీ సీరియల్స్ ప్రభావం పాకిస్థాన్‌పై ఉన్నది. సరిహద్దుకు ఇరువైపులా పంజాబీల మధ్య సౌహార్ధత ఉంది. అందువల్ల భారత్ ప్రాబల్యం పెరుగుతుందనే భయంతో శాంతి సంబంధాలను మతవాదులు వ్యతిరేకిస్తుంటారు.

# ఘనంగా పోలమాంబ అమ్మవారి మారువారం



భీమునిపట్నం : భీమిలి మత్స్యకారుల ఆరాధ్యదైవం శ్రీ పోలమాంబ అమ్మవారి మరియు శ్రీ పెద్దమ్మ తల్లి ఉత్సవం సంధర్భంగా ఎగువపేట గ్రామంలో ఆలయ పూజారి వాసుపల్లి గరగయ్య ఇంటివద్ద నుండి డప్పులు వాయిద్యాలతో బయలుదేరి గ్రామ పురవీధుల్లో తిరుగుచూ సముద్ర తీరంలో ఉన్న శ్రీ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు ఈ సందర్భంగా నూకరాజు మాట్లా డుతూ గ్రామ పెద్దలకు, ముఖ్యంగా మహిళలకు, చుట్టుపక్కల ప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు మరొక్కసారి నాయొక్క అభినందనలు తెలిపారు. ఇందులో బుడ్డా నీలకంఠం గ్రామాభివృద్ధి సేవాసంఘం అద్యక్షులు గంటా నూకరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు, కోశాధికారి బర్రి కొండబాబు, వాసుపల్లి దాసు, వాసుపల్లి గరగయ్య, మూగి నూకరాజు, పీరుపల్లి ముసలయ్య, పోలీస్ అప్పారావు, పుక్కళ్ళ ఎల్లారావు, వాసుపల్లి ఎల్లాజి (రంగ), అల్లిపిల్లి శ్రీను, మైలపల్లి షణ్ముఖరావు మరియు మైలపల్లి లక్ష్మణ రావు పోలమాంబ అమ్మవారి మహోత్సవములను ఇంత విజయ వంతంగా జరిగినందుకు సహకరించిన ఎగువపేట గ్రామాభివృద్ధి సేవాసంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం,భీమిలీ జోన్ వై.యెస్.అర్.సి.పి విశాఖ పార్లిమెంట్ కోఆర్డినేటర్ ఎం.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల విచ్చేసి ప్రారంభించారు. విజయనిర్మల మాట్లాడుతూ ఎం.వి.వి సత్య నారాయణ తలపెట్టిన ఈ వైద్య శిబిరం వల్ల విశాఖ జిల్లా వాసులకు మేలు జరుగు తుందని కొని యాడారు.ఈ కార్యక్రమంలో భీమిలీ పట్టణ అధ్యక్షులు అక్కరమాని.వెంకటరావు , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అక్కరమాని మంగరాజు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు జీరు. సుజాత ,వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జీరు.వేంకట రెడ్డి ,బూత్ ఇంచార్జ్ ఉప్పాడ నాగేశ్వరరావు ,యూత్ అధ్యక్షుడు బింగి.హరి కిరణ్ రెడ్డి,ఐటీ విభాగం నియోజకవర్గ జిల్లా అధ్యక్షుడు గరికిన వెంకట్, సెల్ అధ్యక్షుడు పందిరి. విజయ కుమార్, సేవాదల్ అధ్యక్షుడు మారుపల్లి. రాము,జిల్లా కార్యదర్శి కుంచ శివరామకృష్ణ,వార్డ్ అధ్యక్షుడు చింతగుంట. శివ, సూరిబాబు,సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రన్న పెళ్లి కానుక పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 23 వార్డ్ కొంకివీధి లో వివాహం చేసుకుంటున్న కాళ్ళ నారా యణమ్మ, జరజాపు సతీష్ కుమార్ కు చంద్రన్న పెళ్ళికానుక రూ. 35,000 బాండ్ ను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు పంపిణి చేశారు. ఈ సందర్భంగా గంటానూకరాజు మాట్లాడుతూ ఈరోజుల్లో ఆడపిల్లల కు పెళ్ళి చేయాలంటే ఆ కుటుంబం లో పెద్దకు తలకు మించిన భారమవుతుందనీ అన్నారు. ఇలాంటి సమయంలో ఆదుకోవడానికి ఆ కుటుంబం నకు ధైర్యంగా ఉండేందుకు నేనున్నానంటూ భరోసా ఇచ్చేది చంద్రన్న పెళ్ళి కానుక అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగి, మారోజు సంజీవ్ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు,అప్పికొండ నూకరాజు, పైడిపల్లి నర్సింగ రావు, గూడపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ భీమిలి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ కాంప్



భీమునిపట్నం : లయన్స్ క్లబ్ భీమిలి ఆధ్వర్యంలో గురువారం స్థానిక గవర్నమెంటు ఆసుపత్రి వద్దగల ఎగువపేట వేదిక వద్ద పుర ప్రజల ఆరోగ్య సేవా నిమిత్తం ఉచిత డయాబెటిక్ (చక్కెర వ్యాధి) కాంప్ నిర్వహించారు ఉదయం 7.30 నుండి 9.30 వరకు ఈ శిబిరం జరిగింది.ఇందులో సుమారు 200 మంది హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ భీమిలి అద్యక్షులు కె. రామకృష్ణ, మెంబెర్స్ డి. రామ కోటి, జీ.కృష్ణ శాస్త్రి, గౌరినాయుడు, వాసుపల్లి కొండ బాబు, వాసుపల్లి ఎల్లాజీ (రంగ), అల్లిపిల్లి నర్సింగ రావు, జీ.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## స్నేహం అంటే...

కుల మతాలకు అతీతమై
మనస్సులలో మమేకమై
మాధుర్య సుగంధాలను
విరాజిల్లే పరిమళపుష్పం ..'స్నేహం'

తన పర బేధాలను,
పెద్దా చిన్న తారతమ్యాలను
దరిచేరనివ్వని...
మానవుని మానస పుత్రిక ...'స్నేహం'

దాపరికాలకు తావులేని
స్వచ్ఛతకు మారుపేరై
నా అన్న వారు లేని సమయాన
నే నున్నానన్న బరోసా ...'స్నేహం'

ఆది అంతంలేని
అపురూప జ్ఞాపకం
ఆచంద్రార్కం మానవుని మనస్సులో
చిగురించే అనుభూతి ...'స్నేహం'

కాలం కొలవలేని
ఎన్నో వసంతాలను చూసి
భవిష్యత్తులో మరెన్నో వసంతాలను
వీక్షించే వెన్నల మాధుర్యం ...'స్నేహం'

హద్దులు ఎల్లలు ఎరుగనిది
విశ్వశాంతికై జనియించిన ఏకైక మూలకం ...'స్నేహం'

కవిత రచన
ఆర్.శంకర్
సెల్ నెం: 9849213779

# పంచాంగం

మాసం : కార్తీక; తిథి : అష్టమి రా. 7.36
మఘ ఉ. 8.47 వ.సా. 4.17ల 5.47

శుక్రవారం
30-11-2018

a **మేషం** : విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. ఆరోగ్యరీత్యా తగు జాగ్రత్తలు అవసరం. అనవర ప్రయాణాలు, ఖర్చులు అధికం. కోప తాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందరపాటుతనం వల్ల ప్రియతము లను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

b **వృషభం** : వృత్తి వ్యాపారాల యందు మంచి ధనలాభం, నూతన వ్యక్తులతో పరి చయాలు, దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసుకుంటాయి.

c **మిథునం** : శారీరక అలసట, అనవసరపు ప్రయాణాలు, ప్రయాణాల వలన అలసట, చిరాకు కలుగును. మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి.

d **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి.

e **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు.

f **కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. ఆలయ సందర్శ నాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధి స్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

g **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

h **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శు భపరిణామాలు చోటుచేసుకుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు.

i **ధనుస్సు** : కొత్త వారితో పరిచయాలు పెరుగుతాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలం. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి.

# కొబ్బరితో కోటి లాభాలు



మదర్స్ డే, ఫాదర్స్ డే ఇంకెన్నింటికో వాటి వాటి విశిష్టతలను పేర్కొంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉన్నప్పు డు కొబ్బరికాయకు ఎందుకు ఉండకూడదు? అదే చర్చ జరిగి ఇప్పుడు కొబ్బరికాయలకో దినం నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కోకనట్ డెవలప్ మెంట్ బోర్డ్ ఆధ్వ ర్యంలో ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాలు సెప్టెంబర్ 2న జరుగనున్నాయి. అంతేకాదు ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యూనిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే.

కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభకారార్యాలకు కొబ్బరికాయ తప్పని సరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతి శయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరి కాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే .వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అదారపడివున్నాయి. కోట్లాదిమంది జనం కొబ్బరి పంటనే జీవనాదారం చేసుకుని వుంటున్నారు .

కొబ్బరికాయలో నలబె%తొమ్మిది శాతం లారిక్ యాసిడ్ వుంటుంది .ఇది తల్లి పాలకు దాదాపు సరి సమానం అంట. కొబ్బరినూనెలో వుండే పాటియాసిడ్స్, వైరల్, ఫంగల్, బ్యాక్టీరియల్ వంటి మానవజాతి ఎదుర్కునే రుగ్మతలను తగ్గించడములో సహాయ పడతాయి. పోషకాలతో కూడిన ఆహారాన్ని ,పానీయాన్ని అందిచడముతో పాటు ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. కొబ్బరి చెట్టులో ప్రతీ భాగము అన్నిరకాలగాను ఉపయోగ పడుతోంది. అందుకే దీనిని మానవుల పాలిట కల్ప వృక్షము అంటారు.

విజయవాడలో సదస్సు

విజయవాడలో ఎంజీ రోడ్డులో స్వర్ణ వేదికలో కొబ్బరికాయల దినోత్సవం కార్యక్రమం జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 500 మందికి పైగా కొబ్బరి సాగు రైతులు ఈ సదస్సుకు హాజరవుతారని అంచనా. కొబ్బరికాయల వాడకం ప్రాముఖ్యంపై ప్రజలకు తెలియజేయడం కూల్‌డ్రింక్‌ల కన్నా సహజసిద్ధమైన కొబ్బరి నీళ్లు తాగడంలో ప్రయోజనాలు వివరించడం కొబ్బరి పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాల ప్రధాన లక్ష్యం.

ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం

ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యూనిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే. కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభ కార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతిశయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే.

వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అధారపడివున్నాయి . కోట్లాదిమంది జనం కొబ్బరిపంటనే జీవనాధారం చేసుకుని వుంటున్నారు.




## శంకరం గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే



అనకాపల్లి : శంకరం గృహ నిర్మాణాల, పనులు పరిశీలన నిమిత్తం గురువారం ఉదయం పదిన్నర గంటలకు శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విచ్చేశారు డిసెంబర్ నెలలో లబ్ధిదారులకు గృహాలు అప్పగించడానికి కావలసిన అవసరాలను విజిటర్లు మంచినీటి సౌకర్యం రోడ్లు కాలువలు మౌలిక సదుపాయాలు అన్ని కూడా పూర్తి చేయాలని గృహ నిర్మాణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అలాగే విద్యుత్ మీటర్లు వెంటనే బిగించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, తాకాసి బాబు ,బి ఎస్ ఎం కె జోగి నాయుడు ,హౌసింగ్ పిడి ఎం జి ఎస్ ప్రసాద్ డి ఈ రామేశ్వరం గారు బీహెచ్చీ నివాస రావు ఏవి సూర్యప్రకాశరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## అమాయక గిరిజనులపై నిర్బంధాన్ని ఆపాలి

**అక్రమ కేసులు ఎత్తివేయాలి**
**సిపిఐ(ఎం) డిమాండ్**



అరకుః అరకు ఎంఎల్ఏ సర్వేశ్వరరావు, మాజీ ఎంఎల్ఏ సోమ హత్యానంతరం జరిగిన అల్లర్లలో ఏజెన్సీలో అమాయక గిరిజనులపై కేసులు పెట్టి జైళ్లలో పెట్టి నిర్బంధించడాన్ని సిపిఎం జిల్లా కార్యాలయం నండూరి ప్రసాదరావు భవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో తీవ్రంగా ఖండించింది. హత్యానంతరం జరిగిన అల్లర్లతో అధికార పార్టీ నాయకులకే ప్రత్యక్ష సంబంధం ఉన్నదని, నిర్బంధాలను వెంటనే ఆపాలని జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అమాయక గిరిజనులపై మాత్రం కేసులు, వేధింపులు చవి చూడాల్సి వస్తోందని గిరిజనుల్లో అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఈ నేపధ్యంలో మంత్రి శ్రావణ్‌కుమార్ ఈ విషయమై వెంటనే జోక్యం చేసుకుని అమాయక గిరిజనులపై నిర్బంధాన్ని ఆపాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. లేని పక్షంలో వీరి తరపున సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలియజేస్తున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల నేపధ్యంలో బిజెపి , టిడిపి, వైసీపీ విధానాలను ప్రజల్లో ఎండగట్టి వామపక్షాల ప్రత్యామ్నాయ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు సిహెచ్.నర సింగరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లో సురేంద్ర, బి.ప్రభావతి ఇతర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6న హోంగార్డుల సెరిమోనియాల్ పెరేడ్ వేడుకలు



విశాఖపట్నం : 56వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 6న కార్ పేరెడ్ గ్రౌండ్స్ నందు హోంగార్డుల సేరిమోనియాల్ పెరేడ్ మరియు వేడుకలు జరుగును. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడమైనది. ఇందులో విశాఖ నగర పరిధిలో పనిచేయుచున్న 35మంది హోంగార్డులు రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. సీపీ మహేష్‌చంద్ర లడ్డా ప్రోద్భలంతో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఏడీసీపీ డా.రామచంద్రరాజు, కార్ ప్రారంభించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హోంగార్డ్సు డిఎస్‌పి, ఆర్ఐ, సిబ్బంది మరియు నగర హోంగార్డ్సు హాజరయ్యారు.

## ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

అచ్యుతాపురం : సిపిఎస్ రద్దుకు కమిటీలతో కాలయాపన చేస్తే సహించం అంటూ ఫ్యాప్టో పిలుపు మేరకు అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో గురువారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.

# గ్రామాలలో అటవీశాఖ ఉద్యాన వనాలు

## డివిజనల్ అటవీ అధికారి జి.శేఖర్‌బాబు



నర్సీపట్నం : గ్రామాలలో ఖాళీగా ఉన్న స్థలాల్లో ఉద్యాన వనాలు ఏర్పాటు చేయనున్నట్లు నర్సీపట్నం డివిజనల్ అటవీ అధికారి గడ్డం శేఖర్ బాబు తెలిపారు. గురువారం ప్రభుత్వ కలప డిపోలో అటవీశాఖ ఏర్పాటుచేసిన కార్తీక వన మహోత్సవంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ స్థలాలను గుర్తిస్తే ఉపాధి హామీ పథకం క్రింద అటవీశాఖ మొక్కలను సరఫరా చేసి ప్రతి గ్రామంలో ఉద్యాన వనాలను పెంచుతారని తెలిపారు.2016 సంవత్సరంలో ప్రారంభమైన మిషన్ హరిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో నర్సీపట్నం డివిజన్లో 50 వేల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. మిషన్ ఆంధ్ర ప్రదేశ్ ద్వారా 2020 నాటికి 50 శాతం పచ్చదనం ఉండాలని నిర్దేశించారని, అటవీశాఖ చేపట్టిన వనం మనం ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమాల వలన నర్సీపట్నం డివిజన్లో 55 శాతం భూమి పచ్చదనం లోకి వచ్చిందన్నారు. పచ్చదనం పెంపులో దేశంలో ఆంధ్ర ప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా రాష్ట్రంలో విశాఖ జిల్లా రెండవ స్థానం లోనూ నర్సీపట్నం డివిజన్ పెంపు విస్తీర్ణంలో మొదటి స్థానంలో ఉన్నదని వెల్లడించారు.రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ అటవీశాఖ చేపట్టిన కార్యక్రమాలు వారి కృషి ఫలితంగా అడవుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు ప్రస్తుతం సానుకూల పరిస్థితులు నెలకొంటున్నాయనన్నారు. అడవులను నాశనం చేయడం మూలంగా అనేక వృక్ష జీవజాతులు సైతం అంతరించిపోయే స్థితికి వచ్చాయన్నారు. వృక్షసంపద పూర్తిగా నాశనం అయిందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ సి హెచ్. సూర్యనారాయణ మాట్లాడుతూ పిక్నిక్ అంటే వనంలోభోజనాలు చేయాలని, వనాలను ఆరాధించాలని పెద్దలు చెప్పారన్నారు. మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి వి రమణ మాట్లాడుతూ వృక్షో రక్షితి రక్షితః అంటే వృక్షాలను పూర్వం నుంచి చెట్లను పూజించడం మన సాంప్రదాయం అన్నారు. ఎంపీపీ రమణమ్మ మాట్లాడుతూ చెట్ల పెంపకం వలననే తమ గ్రామానికి జాతీయ అవార్డు వచ్చిందని చెప్పారు. ఓ వేప చెట్టుకు పూజలు చేశారు. వ్యాసరచన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు మున్సిపల్ కమిషనరు జె. సురేంద్ర, తాసిల్దారు వి.వి.రమణ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అంబరీష్ కుమార్, ప్రిన్సిపాల్ చంద్ర శారదా తదితరులు పాల్గొన్నారు.

# చెత్తతో సంపద తయారీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయి

## ధర్మసాగరం గ్రామదర్శినిలో స్పెషల్ ఆఫీసర్, ఆర్డిఓ, ఎంపీపీ



నర్సీపట్నం : చెత్తతో సంపద తయారీ కేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని మండల ప్రత్యేక అధికారి బీవీ రమణ ఆర్డిఓ విశ్వేశ్వరరావు ఎంపీపీ రమణమ్మ ప్రజలకు తెలియజేశారు దీనికి సంబంధించి తడి చెత్త పొడి చెత్త వేరుగా పారిశుధ్య కార్మికులకు అందించేందుకు వీలుగా పసుపు ఎరుపు ప్లాస్టిక్ ఉచితంగా పంపిణీ చేశారు ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపులో సీనియర్ టిడిపి నాయకులు అప్పలనాయుడు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బిపి తనిఖీ చేయించుకున్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెదవేగి రాజశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎంపీడీవో జయ మాధవి ,ఎం ఈ ఓ శైలజ, హౌసింగ్ ఏఈ నాయుడు, పి ఆర్ జెఇ అలేఖ్య ,ఆర్డబ్ల్యూఎస్ మల్లేశ్వరి ,ఉపాధి హామీ, ఐకెపి, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు.

# ఉచిత మెగా వైద్యశిబిరం

విశాఖపట్నం : లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ కమిటీ మరియు కోన చెల్లయ్యమ్మ చారిటబుల్ సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రథమ హాస్పటల్ వారి సౌజన్యంతో డిసెంబర్ 2వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు గౌరీపట్నం గ్రామం, చోడవరం మండలం, విశాఖ జిల్లాలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని చైర్మన్ లయన్ కె. గాంధీ, కో-ఆర్డినేటర్ లయన్ ఎస్. సోమరాజులు సంయుక్తంగా పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉచిత మెగా వైద్యశిబిరంలో వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని వారి సేవల నందిస్తారు.

ఈ సందర్భంగా బి.పి., షుగర్, బ్లడ్ టెస్టులు మరియు వివిధ వ్యాధులకు సంబంధించిన సేవలందించి అవసరమైనవారికి ఉచితంగా మందులను కూడా అందజేయుదురు. గౌరీపట్నం గ్రామవాసులు చోడవరం మండలానికి సంబంధించిన పురప్రజలు యావన్మంది పాల్గొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోమని కోరుచున్నాము.

# జిల్లాస్థాయి క్రీడాపోటీలలో ప్రతిభ కనబర్చిన దివ్యాంగ విద్యార్థులను

## అభినందించిన ఏఈవో ఆర్ఆర్‌కె.నరసింగరావు



సబ్బవరం : జిల్లాస్థాయి క్రీడాపోటీలలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగ విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి ఆర్ఆర్‌కె.నరసింగరావు అభినందించారు. సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడాపోటీలలో సబ్బవరం భవిత కేంద్రం విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారని గురువారం మండల కేంద్రంలో విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరుగు పందెంలో జమ్మల జెనీలియా అనే విద్యార్థిని ప్రధమ బహుమతి పొందిందని, క్యారమ్స్‌లో గొరపల్లి కులశేఖర్ ద్వితీయ బహుమతి సాధించారని తెలిపారు.

వీరికి విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా, సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అధికారి వి.సన్యాసిరావు, జిల్లా సహిత విద్యా సమన్వయకర్త శ్రీదేవి చేతుల మీదుగా బహుమతులను అందించారని తెలిపారు. సబ్బవరం భవిత కేంద్ర దివ్యాంగ విద్యా ర్థులు జిల్లాస్థాయి క్రీడా పోటీలలో బహుమతులు సాధించి నందుకు ఎంఈవో ఆర్ఆర్‌కె.నరసింగరావు, ఉపాధ్యాయ ప్రతినిధి బి.వి.రమణ అభినందనలు తెలిపారు.

## యలమంచిలిలో డిసెంబర్ 1, 2 తేదిలలో జరిగే

# శిక్షణా తరగతులు విజయవంతం చేయాండి-ఏఐఎస్ఎఫ్




యలమంచిలి : ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా శిక్షణా తరగతులు యలమంచిలిలో డిసెంబర్ 1, 2 తేదిలలో ఎన్.జి.వో హోమ్‌లో నిర్వహిస్తున్నామని దినిని అందరూ విజయవంతం చేయాలని విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. ఫణేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు విద్యాను పూర్తిగా ప్రయివేటీకరణ చేశారని, నేటికి విద్యార్థులకు నాణ్యమైన విధ్యాను అందించటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రభుత్వ విద్యను కాపాడుకోవటం కోసం అందరూ ఉద్యమించాలని, జిల్లా నలుమూలల నుండి వందల సంఖ్యలలో విధ్యార్థులు ఈ శిక్షణా తరగ తులకు వస్తారని, భవిష్యత్ కార్యచరణ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మెగిలిన అంశాలపై ఈ శిక్షణా తరగతులలో చర్చిస్తామని వీటిని అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వై. అప్పలరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎమ్. శ్రీను, చైతన్య, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంచాలు పంపిణీ



అనకాపల్లి : కశింకోట మండలంలోని నర్సాపురం గ్రామంలో విద్యార్థులకు స్టీలు కంచాలు పంపిణీ గురువారం జరిగింది. రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు జన్మదినోత్సవాలలో భాగంగా వీటిని వందమంది విద్యార్థులు పంపిణీ చేసారు. జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, ఆమె కుమారుడు మలసాల కుమార్‌రాజా చేతులు మీదుగా వీటిని అందజేసారు. ఈ కార్యక్రమంలో జన్మదినోత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాణాంలో కూరగాయాల సాగుపై అవగాహన



పరవాడ: మండలములో ఉద్యానశాఖ విశాఖపట్నంఅద్వర్యంలో గురువారము తాణాం, వెన్నెలపాలెం గ్రామంలో సేంద్రియ పద్దతిలో కాయగూరలు పెంపకముపై రైతులుకుఅవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అనకాపల్లి హెచ్‌అర్‌సి శాస్త్రవేత్త డాక్టర్ మాదవీలత మరియు పరవాడ జడ్పిటిసి సభ్యులు పైలజగన్నాదరావు పాల్గొన్నారు. అనంతరము అమె మాట్లడుతూ రైతులకు సేంద్రీయ పద్దతులపై అవగాహన కల్పించారు.ఉద్యానశాఖ సమగ్రసస్యరక్షణ పదకంలో బాగంగా టమాటా,వంగా వంటి వాటికి ఉపయోగపడే జీవన నియంత్రణ ఎరువులును పంపిణీచేసారు. జడ్పిటిసి పైల జగన్నాదరావు మాట్లడుతూ డాక్టర్ మాదవీలత చెప్పిన విదంగా రైతులు పంటలు పండిస్తే మంచిపలితాలు లబిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ మెంబర్ పైల సన్యాశిరాజు, పైల రామారావు, హర్టకల్చర్ అఫీసర్ రాధిక, బిందుసేద్యం అధికారి రంజిత తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా శిబిరం

విశాఖపట్నం : కాన్ఫరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ సామాజిక సేవా సంస్థచే నేడు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 1గంట వరకు ద్వారకానగర్, చైతన్య కాలేజ్‌రోడ్డు, కాయగూరల మార్కెట్ దగ్గర సోమయాజి బిల్డింగ్ నందు ప్రముఖ టైలరింగ్ నిపుణులు గుల్జర్ ఇక్బాల్‌చే ఉచిత కుట్టు శిక్షణా శిబిరం నిర్వహించబడును. మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మనవి. వివరములకు 9703492872 సంప్రదించండి.

## పూడిమడక గ్రామ ప్రజలను కాపాడండి



అచ్యుతాపురం : పూడిమడక గ్రామ ప్రజలను కాపాడాలని ఆ గ్రామ ప్రజలు తహశీల్దార్ కార్యలయంలో వినతి పత్రం అందజేశారు .పూడిమడక శివారు కడపాలెం గ్రామాన్ని ఆనుకొని ఉన్న కొత్తేరు పై వేస్తున్న రోడ్డు నిర్మాణం వలన సముద్రం పొంగినప్పుడు ,తుపాన్ వరదలు వచ్చినప్పుడు పూడిమడక గ్రామం ముంపునకు గురౌతుందన్నారు. దీనివలన ప్రజలు ప్రమాదం బారినపడతారన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేయాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు చేపల శ్రీరాములు, వాసుపల్లి శ్రీనువాసురావు, సూరాడ ధనరాజుత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రూ. 220 కోట్లతో పర్యాటక ప్రాజెక్టుల ప్రతిపాదనలు

## కేంద్ర పర్యాటకశాఖ అధికారులతో మంత్రి మల్లాడి భేటి



యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి రీజియన్‌లోని పుదుచ్చేరి, కారేకాల్, మాహే, యానాం ప్రాంతాలలో పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు రూ. 220 కోట్ల మేర ప్రాజెక్టులకు ప్రతిపాదనలు సిద్ధంచేయడం జరిగిందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వెళ్లిన ఆయన కేంద్ర పర్యాటకశాఖ కార్యదర్శి బల్లా సుమన్ తదితర ఉన్నతాధికారులతో భేటి అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 220 కోట్ల మేర పర్యాటక ప్రతిపాదనలు సిద్ధంచేసి కేంద్రానికి పంపడం జరిగిందని అన్నారు. వీటిలో ముఖ్యంగా యానాంకు సంబంధించి ఐలాండ్ నెం. 3లోరోడ్డు, సైకిల్ ట్రేక్, లైటింగ్‌తో పాటు ముఖద్వారం ఏర్పాటుకు, గ్రానైట్ ఫుట్‌పాత్, జాతీయ నాయకుల విగ్రహాలకు అలంకరణ, బోటానికల్ గార్డెన్ రెండవ దశ అభివృద్ధి మొదలగునవి ఉన్నాయి. అయితే గతంలో చేసిన పనులకు సంబంధించి యుసిలు అడుగగా ఇప్పటికే 95 శాతం మేర యుసిలు అందచేయడం జరిగిందని మిగిలిన 5 శాతం అందచేస్తామని మంత్రి వివరించారు. ముఖ్యంగా 220 కోట్లలో తొలివిడతగా రూ. 100 కోట్లు లోపు అభివృద్ధి పనులకు నిధుల ఇస్తామన్నారు. అదేవిధంగా మత్స్యశాఖ కార్యదర్శితో బేటి అయ్యి పుదుచ్చేరి హార్బర్‌కు రూ. 57 కోట్ల 78 లక్షలు నిధులు కోరామన్నారు. మత్స్యకారుల సేవింగ్ స్కీమ్ నిధుల విడుదుల చేయాలని కోరామన్నారు. అదే విధంగా పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర పర్యాటక శాఖ అధికారులతోపాటు పుదుచ్చేరి పర్యాటకశాఖ డైరెక్టర్ మహ్మద్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారమ్మతల్లి రావిచెట్టు సెంటర్ పేరు మార్పును

## ఖండించిన వైసిపి, జనసేన, సామాజిక కార్యకర్తలు



పిఠాపురం : పిఠాపురం మున్సిపల్ పరిధిలో ఉప్పాడ సెంటర్‌లోని జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్రరాష్ట్రంకోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు విగ్రహాలను తొలగించి అక్కడ క్లాక్ టవర్ నిర్మించే నేపంతో ఆ ప్రాంతాన్ని "వర్మ సర్కిల్"గా నామకరణం చేయడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు మున్సిపల్ అధికారులకు జనసేన నేతలు సూరవరపు సురేష్ ఆధ్వర్యంలో బాలిపల్లి రాంబాబు, తోలేటి శిరీష, కర్నిడి శ్రీను, వుటా ఆదివిష్ణు, వై.గంగాధర్, బి.శ్రీను వినతి పత్రం అందజేసిన వారిలో వున్నారు. ఈ సంధర్భంగా సూరవరపు సురేష్ మాట్లాడుతూ బంగారమ్మ తల్లి రావిచెట్టు సెంటర్‌గా గుర్తింపు పొందిన ఈ ప్రాంతాన్ని బంగారమ్మ సర్కిల్‌గా లేదా గాంధీ సర్కిల్ లేదా పొట్టి శ్రీరాములు సర్కిల్‌గా నామకరణం చెయ్యాలి తప్ప స్థానిక ఎమ్మెల్యే పేరు పెట్టడం ఎంతమాత్రం తగదన్నారు. ప్రజాప్రతినిధుల పేర్లు పెట్టాలనుకుంటే రాష్ట్ర మంత్రి పదవి నిర్వహించిన కొప్పన మోహనరావు సర్కిల్‌గా లేదా మూడు సార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన వెన్నా నాగేశ్వరావు సర్కిల్‌గా ఏర్పాటు చేయాలన్నారు. వర్మ సర్కిల్‌గా నామకరణం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తక్షణం ఈ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న చినరాజప్ప

పెద్దాపురం: పెద్దాపురం 14వ వార్డు రామారావు పేటలో గణపతి సాయిదుర్గ సంఘంవారు గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ కార్తీక మాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మహాభాగ్యమని అన్నారు. కుల, మతాలకు అతీతంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం భారత దేశం యొక్క ఐక్యతను గుర్తుకు తెస్తుందన్నారు. ప్రతిఒక్కరూ స్నేహభావంతో కలిసి, మెలసి జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు గణపతి సాయదుర్గ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కురిపూరిరాజు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డు బంగారుబాబు, వార్డు కౌన్సిలర్ ఎ. నాగమణి, బి. సూర్యనారాయణ మూర్తి, గుడా సంస్థ సభ్యుడు ఎలిశెట్టి నావే, సంఘ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కనీస మౌళిక వసతులపై దద్దరిల్లిన గ్రామదర్శిని ...



చోడవరం : గ్రామాల్లో మౌళిక వసతులు, ఫించన్లు ఇతర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయలేని అధికారులు గ్రామదర్శిని ఎలా నిర్వహిస్తున్నారంటూ స్ధానికులు విరుచుకు పడ్డారు. మండలంలోని ఖండేపలి గ్రామంలో ఎం.పి.డి.ఒ జి.వి.చిట్టిరాజు అధ్యక్షతన గురువారం జరిపిన గ్రామదర్సినిలో అధికారులకు చుక్కెదురయ్యింది. జన్మభూమి కమిటీల పేరు చెప్పి అర్హులైన వార్ని విడిచిపెట్టి అనర్హులకు ప్రభుత్వ పథకాలు కట్టబెడుతున్నారని స్ధానికులు ఆరోపిస్తున్నారు. ఖండేపల్లిలో డ్రైనేజి, పారిశద్ధ్యం, త్రాగునీరు తదితర సమస్యలను తీర్చలేని అధికారులు ఏ ముఖంతో గ్రామంలోకి వచ్చారని స్ధానికులు, మహిళలు ప్రశ్నించారు. దీనిపై తడబాటు పడ్డ అధికారులు సమాధానాలు దాటవేసారు. సుమారు 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం దళితులకు కేటాయించిన మెట్టు భూమిలో సాగు చేసుకుంటున్న జీడితోటలను సర్వనాశనం చేస్తూ కొందరు దళారీలు గ్రావెల్‌ను యధేచ్ఛగా తవ్వుకుంటున్నారని అధికారులకు ఫిర్యాదు చేసారు. అధికార పార్టీ పేరుతో కొందరు దళారీ లు నిర్వహిస్తున్న మైనింగ్ మాఫియా డాన్‌లు ప్రకృతి సంపద దోచుకుంటున్నారన్నారు. అధి కారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, మాఫియాను పెంచి పోషిస్తున్నారని స్ధానికులు ఆరోపిస్తున్నారు. సమస్యలపై అర్జీలు స్వీకరించడమే తప్ప వాటికి ఎందుకు పరిష్కార మార్గం చూపటం లేదని గ్రామస్ధులు ప్రశ్నించారు. దీనికి అధికారుల నుండి సరియైన సమాధానాలు రాబట్టడంలో స్ధానికులు విపలమయ్యారు. తూతూ మంత్రంగా గ్రామదర్సిని కానిచ్చేసి, అధికారులు వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రవి, మండల వ్యవసాయాధికారి బి.సత్యశ్యామల, ఈఒఆర్డీ ఆంజనేయులు తదితర మండల స్ధాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాహస యాత్రకు దరఖాస్తుల ఆహ్వానం

విజయనగరం: వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చండీఘర్‌లో జరగనున్న నేషనల్ అడ్వంచర్ క్లబ్ ఫెస్టివల్‌కు రాష్ట్రం నుంచి 10 స్త్రీలను, 10 మంది పురుషులను ఎంపిక చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని యువజన సర్వీసుల శాఖ డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం నుంచి మొత్తం 350 మందిని ఎంపిక చేస్తారు. 15-29 ఏళ్ళ మధ్య ఉన్న యువతీయువకులు ఈ సాహసయాత్రలో పాల్గొనవచ్చు అనుభవం, మంచి శరీరధారుఢ్యం, మెడికల: పిట్‌నెస్, గుర్తింపుకార్డు, నివాస ధృవపత్రం, దరఖాస్తుతో జతచేయాలి. అలాగే సెలక్ట్ అయినవారు స్వంత ట్రెక్, సూట్, హంటర్ స్పోర్ట్స్ షూస్, టోయ్లెట్రీస్, పెన్, పెన్సిల్, నట్‌బుక్, ఉలెన్‌క్లాత్, గ్లౌస్, కేప్, హేట్, బ్లాంకెట్ మంకీటోపి, తదితర కనీస వస్తువులను తెచ్చుకోవాలని. దరఖాస్తుతో పాటు ఎనగ్జర్, 1, 2, 3 సమర్పించాలి. వీటిని htt;//www.nacindia.in..నుండి డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసిన వాటిని డిసెంబర్ 30వ తేదీలోగా nacindia@yahoo.com 5000 వేలరపాయల రిజిస్ట్రేషన్ ఫీజుతో పంపించాలని కోరారు.

# ఐదుగురు విద్యార్థులకు ప్రైజ్‌మనీ

యానాం: 2018 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సైన్స్ టెక్నాలజీ వారి సారథ్యంలో యానాంలో నిర్వహించిన సైన్స్ ఫర్ ఎగ్జిబిషన్‌లో యానాం పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ప్రతిభ కనభరచి ప్రైజ్‌మనీ కైవసం చేసుకున్నారు. ప్రైజ్ మనీ కైవసం చేసుకున్న వారిలో కోటా వీరేంద్ర కార్తిక్, పవానీ హర్షిత, మరో ముగ్గురు విద్యార్థులు ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున కైవసం చేసుకున్నారు. విద్యార్థులను ఆ పాఠశాల చైర్మన్ చింతావెంకట రామయ్య, హెచ్ఎం బాలాజీ సుధాకర్, ఎఒలు ఆనాల వీరభద్రరావు, పి. తాతబ్బాయి, ఉపాధ్యాయులు కె. సావిత్రి అండళ్, డి. వరలక్ష్మి, పావనీ, భాగ్యలక్ష్మి, శంకర్ తదితరులు అభినందించారు.

# నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగింపు

యానాం: జవహర్ నవోదయ విద్యాలయ్యాలలో 6వ తరగతిలో ప్రవేశ పరీక్ష ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేయుటకు డిసెంబర్ 15 వరకు గడవు పొడిగించడం జరిగిందని నవోదయ ప్రిన్సిపాల్ ఎం అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు దరఖాస్తుచేయని అభ్యర్థులు ఎవరైనా ఉన్నచో వెంటనే ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థుల ఫొటో దరఖాస్తు ఫారం సంబంధిత పాఠశాల ప్రదానోపాధ్యాయుల నుండి తీసుకొని నేరుగా జవహర్ నవోదయ విద్యాలయ వారికి డిసెంబర్ 15లోగా అందచేయాలన్నారు.

# మేడిసెట్టి కుటుంబానికి పరామర్శ

తాళ్లరేవు: ఇంజరం ఎంపిటిసి మేడిసెట్టి వరలక్ష్మి భర్త మేడి ఏడుకొండలు ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు పరామర్శించారు. వైఎస్ఆర్‌సిపి అమలాపురం, పార్లమెంటరీ జిల్లా పంచాయితీరాజ్ విభాగపు అధ్యక్షురాలు పి. మణి, వైద్యులు విజయ్, దడాల బుజ్జిబాబు, గ్రామ కమిటీ కన్వీనర్ ఎం బాలరాజు, ఎం. కేశవరావు, రాజు, ఎం. చంద్రమోహన్, తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.

# నేడు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం: శుక్రవారం ఉదయం 11 గంటలకు సాధారణ సమావేశం మునిసిపల్ కౌన్సిల్ హాలులో చైర్మన్ రాజా సూరిబాబురాజు అధ్యక్షతన జరుగునని కమీషనర్ తెలిపారు. కావున ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావలసిందిగా తెలిపారు.

# విద్యార్థులు క్రీడలలో రాణించాలి

పెద్దాపురం: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు కూడా సమ ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారిణి హెబ్సి బారాణి సూచించారు. పెద్దాపురం మహారాణి కళాశాలలో నిర్వహించిన క్రీడల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడారంగం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు ఉన్నత ఉద్యోగాలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇందిరి ఆశాలత పీటర్, వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య చౌదరి, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

విశాఖపట్నం: రావాలి జగన్ కావాలి జగన్ విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం 37 వ వార్డు బర్మా క్యాంప్, ఇందిరానగ కమ్యూనిటీ హాల్లో క్రిందటి నెల వై ఎస్ ఆర్ సి పి విశాఖ పార్లమెంటరీ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ, వార్డు వై ఎస్ ఆర్ సి పి అధ్యక్షులు బోడ్డేటి నాగు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. వీరిలో ఆపరేషన్ పడిన వాళ్లకు ఉచితంగా శంకర్ ఫౌండేషన్ వారిచే చేయించడం జరిగినది వీరిలో కంటి అద్దాలు పడినవారికి గురువారం కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి మా 37 వ వార్డులో పెట్టుటకు సహకరించిన ఎం వీ వీ సత్యనారాయణ విశాఖ పార్లమెంటరీ సమన్వయకర్త మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజుకి వార్డు తరపున హృదయపూర్వక ధన్యవాదాలు వార్డు అధ్యక్షులు బోడ్డేటి నాగు తెలియజేశారు.

# పవన్‌కళ్యాణ సభకు భారీ ఏర్పాట్లు

అమలాపురం: ప్రజాపోరాటం యాత్రలో భాగంగా గురువారం అమలాపురంలో జరుగు బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు వేతదిమంది జనసేనకులు, పవన్‌కళ్యాణ్ అభిమానులతోపాటు రైతుసోదరులు చేనేతకార్మకులు వేలాధి మంది మంది తరలివస్తారని అంచాలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కో-ఆర్డినేటర్ మేడా గురుదత్తా తెలిపారు. గడియారస్థంభం సెంటర్‌లో జరిగే ఈసభకు ఎటువంటి అనుమతులు లేవంటూ పోలీసులు అభ్యంతరం పెట్టడంతో జనసేన కార్యకర్తలు కోద్దిసేపు దర్న చేసారు. దీనితో అక్కడ ఉద్రుతవాతవరణ ఏర్పాడంతో పోలీసు ఉన్నతధికారలు కలగచేసుకోని దినిని పరిష్కరించారు. ఈ ఏర్పాట్లను పంతం నానాజీ, శెట్టి బత్తుల రాజబాబు, అయితా బత్తుల ఉమా మహేశ్వరరావు, సుధ చిన్నా, ఆర్.డి. ఎస్.ప్రసాద్‌లు పర్యవేక్షిస్తున్నారు. కోనసీమ పర్యటనలో బాగంగా రావులపాలెం, పి.గన్నవరం, ముమ్మిడివరం, రాజోలు నియోజక వర్గలో సభలు జరిగినప్పటికి కోసనీమ ముఖ్యపట్నం మైన అమలాపురంలో జరుగు ఈసభకు ప్రాధాన్యత ఉండటంలో ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందిబస్తు ఏర్పాటు చేసారు.

# రాజకీయ పార్టీలతో ఎన్నికల అబ్జర్వర్ సమావేశం



యానాం: నియోజకవర్గంలోని నూతన ఓటర్ల నమోదు ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పుదుచ్చేరి ఎన్నికల అబ్జర్వర్ ఎస్‌డి సుందరేషన్ సమావేశం నిర్వహించి చర్చించారు. గురువారం ఉదయం స్థానిక సర్వశిక్షాభియానం సమావేశపు హాలులో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు అధ్యక్షతన రాజకీయ పార్టీల నాయకులతో ఓట్ల నమోదు ప్రక్రియ పలు అంశాలపై చర్చించారు.

ఈ సమావేశంలో గిడ్ల చంద్రరావు, ఎస్ఎండి భాష, మంత్యాల సత్యసాయి కుమార్, రెవెన్యూశాఖ డిప్యూటీ తహశీల్దార్ జి సత్యనారాయణ, ఎన్నికల అధికారి ఎన్. వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై సత్యదీక్షలు విరమణ



అన్నవరం :తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఈ నెల రెండవ తేదీ నుండి నేటి వరకు అనగా 27 రోజులు దీక్ష తీసుకొన్న సత్య దీక్ష పరులు నేడు రత్నగిరికి విచ్చేసి విరుముడులతో వచ్చి సత్యదేవుని సమర్పిస్తారు. సత్య దీక్ష పరులు అందరికీ దేవస్థానం వారు ఉచిత సామూహిక వ్రతాలను కల్పిస్తున్నారు. గురువారం రత్నగిరిపై ఘనంగా పడిపూజ నిర్వహించారు. నేడు సత్యదీక్ష విరమణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర తగిన ఏర్పాట్లు చేసారు.

# రావిచెట్టు సెంటర్ పేరు మార్చడం తగదు

## వైసిపి కోఆర్డినేటర్ పెండెం



పిఠాపురం : పిఠాపురం పట్టణంలో ఉప్పాడ సెంటర్‌లో బంగారమ్మ రావిచెట్టుగా అనాదిగా అమ్మవారిని ప్రజలు కొలుస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతాం బంగారమ్మ రావిచెట్టు సెంటర్‌గా పేరుగాంచిందని వైయస్సార్‌సిపి కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. అలాంటి ఆధ్యాత్మిక నేపథ్యం వున్న బంగారమ్మ రావిచెట్టు సెంటర్‌ను "వర్మ సర్కిల్"గా నామకరణం చేయించడం దురదృష్టకరమని దొరబాబు అన్నారు. బంగారమ్మ అమ్మవారి పేరున వున్న సెంటర్‌ను ఎటువంటి మార్పు చేయకూడదని కాని ఎడల తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో వైసిపి పట్టణ అధ్యక్షుడు బొజ్జా రామయ్య(పెదకాపు), మొగలి బాబ్జీ, బోను దేవా, వజ్రపు వీరేష్, బొజ్జా దొరబాబు, కె.ఆనంద్ తదితరులు వున్నారు. అదే విధంగా సామాజిక కార్యకర్త కొండేపూడి శంకర్రావు సైతం బంగారమ్మ రావిచెట్టు సెంటర్‌ను వర్మ సర్కిల్‌గా పేరుమార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాభీష్టంకు వ్యతిరేకంగా పేరు మార్పుకు కౌన్సిల్ తీర్మానించడం విచారకరమన్నారు. పేరుమార్పు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, నిర్ణయం మార్చుకోని పక్షంలో ప్రజా ఆంధోళన చెపడతామని అధికారులకు పత్రికా ముఖంగా తెలియజేశారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. జల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇల్లు కేటాయించే విధంగా చర్యలు చేపడుతున్నామని గంటా స్పష్టం చేశారు. ఎపిడబ్ల్యూజెఎఫ్, ఎపిబిజెఎ సంయుక్త ఆధ్వర్యంలో ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో గురువారం ఉదయం మంత్రి గంటాను ఆయన నివాసంలో న్యూస్ ప్రజెంటర్స్ కలిసి వినతిపత్రం సమర్పించారు. సమాజాభివృద్ధిలో తాము కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నామని తమకు కూడా ఇల్లు కేటాయించాలని వీరంతా మంత్రిని కోరారు. న్యూస్ ప్రజెంటర్‌ల వినతిపై మంత్రి గంటా సానుకూలంగా స్పందించారు. అర్హు లైన వారందరికి ఇల్లు కేటాయించేందుకు అవసరమై న చర్యలు చేపడుతున్నట్టు మంత్రి చెప్పారు. తదుపరి న్యూస్ ప్రజెంటర్స్ మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లా డుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పనిచే స్తున్నామన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు ఇల్లు కేటాయించేందుకు తమవంతు కృషి చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి బ్రాడ్ కా స్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరావు, బొప్పన రమేష్, న్యూస్ ప్రజెం టర్స్ కృష్ణవేణి, పద్మజ, మూర్తి, కిరణ్మయి, విజయలక్ష్మి, తరుణజ్యోతి తదితర్లు పాల్గొన్నారు.

# చిత్రభాను

## 2.ఓ రివ్యూ







నాలుగేళ్ల పాటు శ్రమించి, ఏకంగా అయిదు వందల కోట్లకుపైనే పెట్టుబడి పెట్టి ఓ సినిమా తీశారంటే.. ఆ ప్రయత్నానికి, సాహసానికీ వీరతాళ్లు వేయాల్సిందే. అది రజనీకాంత్ సినిమా. అందులోనూ సాంకేతికంగా అద్భుతాలు సృష్టించే శంకర్ దర్శకత్వంలో తెరకెక్కితే... ఇక ఆ సినిమా గురించి చెప్పేదేముంది? అందుకే రోబో 2.ఓ పై అన్ని నమ్మకాలు పెంచుకున్నారు సినీ అభిమానులు. తరచూ వాయిదా పడుతూ వస్తున్నా.. రజనీ అభిమానులు ఎక్కడా నిరుత్సాహ పడకుండా ఈ సినిమా కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూశారు. ఆ నిరీక్షణ ఫలించింది. 2.ఓ వచ్చేసింది. మరి ఈ సినిమా ఎలా ఉంది? రజనీ - శంకర్ స్థాయికి తగ్గట్టు సాగిందా? రోబోతో పోలిస్తే 2.ఓలో ఉన్న ప్రత్యేకతలేంటి?

కథేంటంటే: ఉన్నట్టుండి చెన్నైలో అందరి సెల్‌ఫోన్లూ మాయమైపోతుంటాయి. చేతిలో ఉన్న సెల్ ఫోన్ సీలింగ్‌ని చీల్చుకుంటూ మరీ ఆకాశంలోకి వెళ్లిపోతుంది. ఈ హఠాత్పరిణామానికి ప్రపంచం మొత్తం నివ్వెరపోతుంది. భూమ్యాకర్షణ శక్తికి మించి ఏదో బలమైన శక్తి సెల్ ఫోన్లని లాక్కెళ్లిపోతోందని శాస్త్రవేత్తలు గ్రహిస్తారు. ఇంతలో సెల్‌ఫోన్‌లన్నీ అమర్చుకున్న ఓ పక్షి ఆకారపు రూపం నగరంలో చొరబడి విధ్వంసం సృష్టిస్తుంటుంది. దాన్ని ఆపడానికి శాస్త్రవేత్తలు ఓ నిర్ణయం తీసుకుంటారు. చిట్టి 'ద రోబో'ని మళ్లీ రంగంలోకి దింపాలని భావిస్తారు. వశీకర్ (రజనీకాంత్) ఆ ప్రయత్నంలో విజయవంతం అవుతాడు. అలా చిట్టి మళ్లీ రంగ ప్రవేశం చేసి - అత్యంత బలమైన పక్షిరాజు (అక్షయ్ కుమార్)ని ఎలా ఎదుర్కొంది? అసలు ఆ పక్షిరాజు కథేమిటి? అనేది తెలియాలంటే 2.ఓ చూడాల్సిందే.

ఎలా ఉందంటే: శంకర్ ఎప్పుడూ సామాజిక నేపథ్యం ఉన్న కథల్ని ఎంచుకుని, వాటిని సాంకేతికంగా ఉన్నతంగా చూపిస్తుంటాడు. ఈసారి సాంకేతిక విషయాన్నే ఎంచుకోవడం మరింత కలిసొచ్చింది. 2.ఓ విషయంలో ఆయన సెల్‌ఫోన్‌లపై ఫోకస్ పెట్టాడు. సెల్ ఫోన్‌ల వల్ల వచ్చే శబ్దతరంగాల వల్ల ప్రకృతి ఎంత నష్టపోతోందో, భవిష్యత్తులో ఎన్ని వినాశాలు చూడాల్సి వస్తుందో... ఈ సినిమాలో కళ్లకు కట్టారు. వాటి చుట్టూ రజనీకాంత్ ఇమేజ్‌ని మ్యాచ్ చేసుకుంటూ ఓ కథ అల్లారు. ప్రథమార్ధంలో సెల్ ఫోన్ల మాయం, పక్షిరాజు చేసే విధ్వంసం వీటిపైనే దృష్టి పెట్టారు. ఎప్పుడైతే చిట్టి రంగ ప్రవేశం చేస్తాడో.. అప్పుడు ఓ రసవత్తరమైన పోరు చూసే అవకాశం దక్కుతుంది. పక్షిరాజుగా అక్షయ్ ని చూపించడంతో విశ్రాంతి కార్డు పడుతుంది.

ద్వితీయార్ధం మొత్తం చిట్టి - పక్షిరాజుల ఆధిపత్య పోరే చూపించారు. అసలు పక్షిరాజు కథేమిటి? ఎందుకు ఈ విధ్వంసం సృష్టిస్తున్నాడు? అనే విషయాల్ని ఫ్లాష్ బ్యాక్‌లో చెప్పారు. ఆ ఎపిసోడ్ హృదయాన్ని హత్తుకునేలా తెరకెక్కించాడు. అసలు ఈ సినిమాలో ఎమోషన్ పండింది అంటే... ఈ ఒక్క ఎపిసోడ్ లోనే. పతాక సన్నివేశాల్ని విజువల్‌గా ఓ స్థాయిలోకి తీసుకెళ్లాడు శంకర్. కొన్ని సన్నివేశాలు రోబోలో చూసినట్టే అనిపిస్తుంటాయి. ప్రచార చిత్రాలు చూసినవాళ్లకు ఈ సినిమా కథపై ఓ అవగాహన ఏర్పడి ఉంటుంది. వాటికి లోబడే సినిమా ఉంటుంది. కథ పరంగా.. దర్శకుడు అద్భుతాలేం చూపించలేదు. తన దృష్టంతా ఈ సినిమాని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దడంపైనే సాగింది. కొన్ని సన్నివేశాల్లో గ్రాఫిక్స్ అబ్బురపరుస్తాయి. అయితే... శంకర్ ఈ కథను ఎమోషనల్ ఇంకాస్త బలంగా చూపించి ఉంటే బాగుండేది. భావోద్వేగాలన్నీ బలంగా రాబట్టుకొనే శంకర్... ఆ విషయంలో కాస్త లోటు చేశాడేమో అనిపిస్తుంది. కానీ, విజువల్‌గా శంకర్ వండర్ సృష్టించాడు. చివరి 30 నిమిషాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. 3డీలో చూస్తే '2.ఓ'కు శంకర్ పడిన కష్టం స్పష్టం తెలుస్తుంది. ఇక ఇందులో 3.ఓ మినీ రోబోగా రజనీ నటన చిన్నారులను అలరిస్తుంది. అయితే, రోబోలో ఐశ్వర్య రాయ్ లాంటి స్టార్ నాయిక ఉండడంతో ఆ పాత్రకు వెయిటేజ్ ఇవ్వగలిగాడు. ఈసారి... ఐష్ లోని లోటు స్పష్టంగా కనిపించింది.

ఎవరెలా చేశారంటే: ఈ వయసులోనూ ఇలాంటి విన్యాసాలు చేయడం, జోరుగా స్టెప్పులేయడం రజనీకే చెల్లింది. తన ఈజ్‌కి, స్టైల్‌కి మరోసారి సెల్యూట్ చేయాల్సిందే. అయితే కొన్ని చోట్ల డూప్‌తో లాగించేసినట్టు అర్థమైపోతుంటుంది. పైగా.. ఏది విజువల్ ఎఫెక్ట్స్ రజనీకాంతో, ఏది నిజమైన రజనీనో తెలీక కన్‌ఫ్యూజ్ అవుతారు. అక్షయ్ పరిస్థితీ అంతే. ఆయన పక్షిరాజుగా కనిపించింది ఎక్కువ. నిజమైన రూపాన్ని చూసే అవకాశం చాలా తక్కువగా వచ్చింది. అయితే... అక్షయ్ గెటప్ బాగుంది. అమీజాక్సన్‌ని మినహాయిస్తే... తెలుగు ప్రేక్షకులకు తెలిసిన నటీనటులెవరూ కనిపించరు. శంకర్ ఈ సారి కథని రజనీ - అక్షయ్‌ల పోరాటం మధ్యే తిప్పడంతో మిగిలిన పాత్రలు తేలిపోయాయి. సాంకేతికంగా ఉన్నతంగా ఉందీ చిత్రం. విజువల్ ఎఫెక్ట్స్ మరీ హాలీవుడ్ స్థాయిలో లేవు గానీ... మన తెలుగు ప్రేక్షకుల్ని మాత్రం అబ్బురపరుస్తాయి. త్రీడీలో చూడగలిగితే... ఆ ఎఫెక్ట్స్ మరింత బాగుంటాయి. కాకపోతే ఆర్.ఆర్‌లో రెహమాన్ మార్క్ కనిపించింది. ప్రతీసారీ బలమైన కథని ఎంచుకుంటూ సినిమాలు తీసే శంకర్ ఈసారి కేవలం టెక్నాలజీకే పెద్ద పీట వేశాడు. దాంతో తెరంతా భారీ హంగులతో మెరిసిపోతుంటుంది. కానీ.. భావోద్వేగాలు ఇంకాస్త పండాల్సింది.

---



విశాఖ దక్షిణ నియోజకవర్గం 22 వార్డులో డెంకాడ వీధి, రెల్లివీధి, కోదండ రామాలయం వీధి ఏరియాలలో బూత్ నెంబర్లు 144, 145, 146, 147 పరిధిలోజగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షుడు ఎన్. పోతురాజు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి హాజరై గడప గడపకూ వెళ్లి జగనన్న నవరత్నాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె. కనకరాజు, కె. ఉమ, వి. అనిల్ కుమార్, వి. కోటేశ్వరరావు, అజీర్, ఎ. సతీష్, డి. ఎల్లమ్మ, నరసింగరావు, బి. శ్రీను, సిహెచ్. నరేష్, డి. వినోద్, ప్రసాద్, ఎం. చంటి, కె. రాము, అడవి శేషు, బుజ్జి, యాసిన్, సుబ్బిరెడ్డి, జి. భాను, బోని దేవ, ముజిఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాన్వితో తప్పకుండా నటిస్తా: విజయ్ దేవరకొండ





బాలీవుడ్ నటి, అలనాటి తార శ్రీదేవి కుమార్తె జాన్వి కపూర్‌తో తప్పకుండా నటిస్తానని అంటున్నారు యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ. దర్శక, నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో ఇటీవల జాన్వి కపూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరణ్... 'ఓ రోజు ఉదయం నటుడిగా నిద్రలేచే అవకాశం వస్తే.. నువ్వు ఏ నటుడిగా మారాలని అనుకుంటున్నావు? ఎందుకు?' అని జాన్విని ప్రశ్నించారు. ఇందుకు జాన్వి సమాధానమిస్తూ.. 'విజయ్ దేవరకొండ. నాకు అతనితో కలిసి నటించాలని ఉంది' అన్నారు.

ఈ విషయం గురించి విజయ్ ఓ ఆంగ్ల మీడియా ద్వారా స్పందిస్తూ.. 'నేను కూడా జాన్వితో, కరణ్ జోహార్‌తో కలిసి అతి త్వరలో పనిచేస్తాను' అని తెలిపారు. విజయ్ కరణ్ జోహార్‌ను కలిసేందుకు ఇటీవల ముంబయి వెళ్లినట్లు వార్తలు వెలువడ్డాయి.

'టాక్సీవాలా' ప్రచార కార్యక్రమంలో భాగంగా విజయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'ఓసారి నేను ముంబయిలోని కరణ్ జోహార్ ఆఫీస్‌కు వెళ్లాను. ఆయన ఆఫీస్‌లో కూర్చున్నప్పుడు నేనేంటి ఇక్కడ? అనిపించింది' అని వెల్లడించారు. దీన్ని బట్టి చూస్తే విజయ్, కరణ్ జోహార్ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.










# ఎయూ ఉద్యోగుల సమ్మెకు సహకరిస్తాం

**సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం**
**డిసెంబర్ 7 నుంచి నివరధిక సమ్మె**

**వైఎస్ఆర్‌సీపీ సంఘీభావం**
**తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ**




ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులు నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగాయి.

గురువారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం ఎదరుగా నిరాహార దీక్షలు కొనసాగించారు. దశాబ్ధాలుగా 28 రోజులు, టైంస్కేల్ విధానంలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరుతూ ఉద్యోగులు నిరసనలు వ్యక్తం చేయడం జరుగుతోంది.. వర్సిటీ పరిపాలనా భవనం నుంచి ఏయూ మెయిన్ గేట్ వరకు ఉద్యోగులు భారీ ర్యాలీ జరిపారు. గురువారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఏయూజేఏసి అద్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్ అధ్వర్యంలో ఉద్యోగులంతా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ న్యాయ బద్ధమైన 14 సమస్యలతో తాము ఈ పోరాటానికి సిద్ధమయ్యామన్నారు.

జేఏసీ ఉపాద్యక్షుడు ఆచార్య డి.వి రామకోటి రెడ్డి మాట్లాడుతూ చిత్తశుద్ధిలో పనిచేసే నాయకులతో తాము నిలుస్తామన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇ.లక్ష్మణ రావు, జాయింట్ సెక్రటరీలు ఎస్.కె ఫరీద్‌లు మాట్లాడుతూ సమస్య పరిష్కరించని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేసి వర్సిటీని స్థంభింపచేస్తామన్నారు.

**వైఎస్ఆర్‌సిపి సంఘీభావం...**

జేఏసీ దీక్షా శిబిరాన్ని వైఎస్ఆర్‌సిపి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీక్రిష్ణ సందర్శించారు. ఉద్యోగుల పోరాటానికి తన సంఘీభావం తెలిపారు. సమ్మెకు తాను పూర్తిగా సహకారం అందిస్తామని, డిసెంబర్ 7 నుంచి తలపెట్టిన సమ్మెకు తాను సంపూర్ణ మద్దతును అందిస్తానని ప్రకటించారు.

గురువారం ఉదయం నిరాహార దీక్షలో వర్సిటీ ఉద్యోగులు ఎస్.కె ఖాలీషా, సి.హెచ్ రమణ, ఏ.దుర్గా ప్రసాద్, విశ్వనాధం, బి.నర్సింగ రావు, ఏ.రాము, కె.రామ క్రిష్ణ, కె.ధర్మ రావు, బి.రాము, కె.సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి కె.అప్పారావు, ఆర్గనైజంగ్ సెక్రటరీ ఇ.లక్ష్మణ రావు, వర్కింగ్ సెక్రటరీ సి.హెచ్.ఎన్ సత్యనారాయణ, జాయింగ్ సెక్రటరీ ఎస్.కె ఫరీద్, మొల్లి అప్పలరాజు తదితరులు ప్రసంగించారు.

# 'గిరిజిన ప్రాంత అభివృద్ధే ధ్యేయం'



కొయ్యూరుః మండలంలో రావాణాపల్లిలో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గ ఎమ్ఎల్ఏ గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ముందుగా రావణాపల్లి గ్రామంలో స్కూల్ విద్యార్థినులు ధింసా నాట్యాన్ని ఎమ్మెల్యే ముందు ప్రదర్శించారు. అనంతరం వివిధ స్టాల్స్‌ను ఆమె తిలకించారు. రాజకీయాలకు అతీతంగా రైతు రథాన్ని అందించడం జరిగిందన్నారు. 700 కోట్ల రూపాయలతో రోడ్డును మంజూరు చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా సాగుచేస్తున్న కొండపోడు పట్టాలను మండలంలో 1200 ఎకరాలకు గాను 340 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. గిరిజనులకు తెదేపా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను కల్పిస్తోందన్నారు. 2019 ఎన్నికలకు మన ముఖ్యమంత్రిని గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నన్ను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఎంపిపి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి కొయ్యూరు సిఐ పటిష్ట భద్రత కల్పించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు కొయ్యూరు జెడ్‌పిటిసి శ్రీరామమూర్తి, మండల నాయకులు రాముతో పాటు ఐటిడిఎ పిఓ డి.కె. బాలాజీ, సబ్‌కలెక్టర్ , ఎంపిడిఎ ఎస్.కె. రెహ్మాన్, మండల స్పెషలాఫీసర్ పార్వతమ్మ, చింతపల్లి ఏడిఏ నవీన్ జ్ఞానమణి, ఎటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, ఎంఇఓ బోడం నాయుడుతోపాటు పలు శాఖల జె.ఇ.లు, ఐఓఆర్‌డి వరలక్ష్మి, కెడి పేట వైద్యాధికారి డా. కోమలి, పలు పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛసమాజాన్ని సాధిద్దాం

## రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు




విశాఖపట్నం : శతశాతం స్వచ్ఛభారత్ దిశగా దేశాన్ని ముందుకు నడిపించాలని రాష్ట్ర మానవ వనరుల అభివ ృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో విశాఖపట్నం ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్ మిషన్' అంశంపై గురువారం జరిగిన ప్రత్యేక సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధి కలలుకన్న స్వచ్ఛ సమాజాన్ని సాకారం చేయడానికి ప్రతి ఒక్కరు నడుంబిగించాలని కోరారు. 2014 అక్టోబర్ 2న ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా 37 శాతంగా నున్న స్వచ్ఛత నేడు 70 శాతానికి చేరిందని, దీని ద్వారా నేటి వరకు 4.25 లక్షల గ్రామాలు, 2800 పట్టణాలు, 532 జిల్లాలు బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించబడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ మహేష్ మాట్లాడుతూ, మన పక్క దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, సింగపూర్ స్వచ్ఛతలో మన కంటే ఏంతో ముందంజులో ఉన్నాయని అదే స్పూర్తితో మన దేశం కూడా అభివ ృద్ధి చెందాలని, నేటి యువత వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ అంబాసిడర్ పి.ఎల్.కె.మూర్తి మాట్లాడుతూ, పరిశుభ్రతను అమలుపరచడం ప్రభుత్వ బాధ్యతే కాదని ప్రతీ పౌరుడు తమ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల కార్యదర్శి ఎస్ యు హెచ్ రాజేంద్ర, ఐఐఏఎం కార్యదర్శి ఎస్ రవీంద్ర, సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రాంజీ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామక ృష్ణ, తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వాహించిన వ్యాసరచన, వక్త ృత్వ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా స్వచ్ఛభారత్ మిషన్ అవగాహనా ర్యాలీని రాష్ట్ర మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు.

# ఎమ్.పి.ఎమ్.ట్రస్టు ఉచిత కంటి అద్దాల పంపిణీ

## అల్లిపురం వైద్య శిబిరంలో గీతం అద్యక్షుడు శ్రీభరత్



సాగర్‌నగర్ : ఎమ్.పి.ఎమ్. ట్రస్టు మరియు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరంలో బాగంగా గురువారం వార్డు అల్లిపురం బజార్‌లో నిర్వహించిన వైద్యశిబిరంలో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పాల్గొని ఉచితంగా కళ్ళజోళ్ళును పంపిణీ చేశారు. ఆర్ధికంగా వెనకబడి కనీసం ఆస్పత్రికి కూడా వెళ్లలేని వారిని గుర్తించి వారు నివాసం ఉండే ప్రాంతంలోని నేత్ర పరీక్షలు జరిపి అవసరమైన వారికి వారం రోజులలోగా ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తున్నామన్నారు. దీని వల్ల ఎమ్.పి.ఎమ్ ట్రస్టు ద్వారా వందలాది మంది కళ్ళలో వెలుగులు నింపటం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు నేత్ర పరీక్షలు, దంత పరీక్షలను వైద్య శిభిరాలలో భాగంగా చేశామన్నారు. ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న గ్రామ పెద్దలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులుకు ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు దుర్గా రెడ్డి, దాసరి కనకమహాలక్ష్మీ, దాసరి సత్యనారాయణ, ఎ.అప్పారావు ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, విల్లూరి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీకి త్వరలో 750 కొత్త బస్సులు

విజయనగరం : ప్రయాణికుల భద్రత, రద్దీ దృష్ట్యా రాబోయే రోజుల్లో 750 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ ఎండీ ఎన్.వి.సురేంద్రబాబు తెలిపారు.

విజయనగరం జోన్ పరిధిలోని ఈడీ, ఆర్ఎం, డిపో ప్రబంధకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆక్యూపెన్సీ శాతం, కేఎంపీఎల్ తదితర విషయాల్లో ఆర్టీసీ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు.ఆర్టీసీ నష్టాలకు కారణం ఇంధనం, బస్సు విడిభాగాల ధరల పెరుగుదలే తప్ప సిబ్బంది పనితీరు కాదని పేర్కొన్నారు.

డీజిల్ ధర పెరిగినా ప్రయాణికులపై ఎటువంటి భారం మోపలేదని వివరించారు.

**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**

## త్వరలో ప్రభుత్వాసుపత్రుల సేవలపై

# అవగాహన సదస్సులు

**రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్**



అమరావతి : ప్రభుత్వాసుపత్రుల్లో అందుతున్న సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్యం,కుటుంబ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. 48 గంటల్లో 12 ప్రసవాలు జరిపిన తూర్పు గోదావరి జిల్లా వి.ఆర్.పురం మండలం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని మంత్రి అభినందించారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది పనితీరుకు ఈ ప్రసవాలు నిదర్శనమన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు ఎంతో మెరుగుపడిందన్నారు.

24 గంటలూ వైద్యంతో పాటు నాణ్యమైన సేవలు పీహెచ్సీల ద్వారా అందుతోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం పెరగడంవల్ల ప్రసవాల సంఖ్య పెరిగినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రేఖపల్లి ఆసుపత్రి సిబ్బందిని మంత్రి శ్రావణ్ కుమార్ అభినందించారు.

త్వరలో ఆసుపత్రిని సందర్శిస్తానని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న వైద్యసేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com